శ్రీరస్తు.



గ్రంథకర్త:

హనుమంతవఝ్ఝల జగన్నాథశర్మగారు



కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు

సంస్కృతాంధ్ర బుక్ డిపో, రాజమహేంద్రవరము.

నాల్గువ కూర్పు

1947

మూల్యం
ఒక రూపాయి.

యిందువచ్చు పాత్రలు

పురుషులు	స్త్రీలు
1. వసుదేవుడు	1. దేవకీదేవి
2. కంసుడు (రాజు)	2. యశోద
3. మహామాత్యుడు (మంత్రి)	3. రాధ
4. అక్రూరుడు	4. చంపక
5. బలరాముడు (కృష్ణుని సోదరుడు)	5. రోహిణి
6. కృష్ణుడు (కథానాయకుడు)	6. పూతన
7. చాణూరుడు } మల్లులు	
8. ముష్టికుడు } మల్లులు	

ఇంకను గోపాలురు, గోపికలు, రాక్షసులు మున్నగువారు సందర్భానుసారముగా వత్తురు.



కృష్ణలీల

ప్రథమాంకము

(కంసుడు కోపావేశముతో ప్రవేశించుచున్నాడు.)

కం:— (అటు నిటు నటునడచి క్రోధముతో) ఆ! కేశవా! ఆపురా దంభప్రలాప సకలసురాసురమస్తకమణి శోభితపాదుఁడగు కంసునకే పరాభవంబు బలుకుచుంటివిగా, ఏమీ నీకింత కావరము. త్రిభువన జయలక్ష్మీ విరాజమానుండగు కంసుండని యెఱుంగవు గాబోలు.

సీ. మత్ప్రతాపాగ్ని నెఱిఁగియే మాధవుండు
సంద్రమున దాగియుండెను, శంకరుండు
గుట్టనెక్కెను పాదము ల్పట్టుచుండి
రమరు లెల్లరు నెవడోపు నహహా! నన్ను.

నాతో ఖండనమున నిలిచి నా ప్రతాపమునోర్చు మానవమాత్రుండుగలడే. కంటికి గానరాకుండ పోయితివిగాని లేకున్న నీ పాటికి యమలోకమున నుండకుందువే. (ముందుకుజూచి) అరుగో నా సోదరియు నామె భర్త వసుదేవుడును ప్రయాణసన్నాహముతో వచ్చుచున్నారు. నేనీ క్రోధావేశముచే నెరుగనైతిని. ఆ వాచాలుని మాటలు లక్ష్యపెట్టువాడనా నేను (అపశకునము సూచించును) ఏమి ఈ దినమున నన్నియు నపశకునములే యగుచున్నవి. (సాక్షేపముగా) ఆ. శకునబలము బలహీనులకుగాని మావంటివారి నేమిచేయగలదు (దేవకీ వసుదేవులవంక జూచి)

...! యిక్కడికే కాలమొక్కరమించారండు ... ము చేయుడు మిమ్ముల నిల్లుచేర్చి వచ్చెద. (దేవకీ వసుదేవులు రథము నెక్కిబోవుచుండ నాకాసమున ఓరోరి కంసదానవా!)

కం. శిష్టయగు భగిని మెచ్చగ
సష్టుడవై రథము గడపెదగుగ వృథాదకి
శిష్టయగు నీ తలోదరి
యష్టమ గర్భంబు నిన్ను హరియించుజుమీ.

కం:—(విని) హా! హతోస్మి (అని కూలును)

దే:—(భయముతో) నాథా! యీ యుపద్రవమేమి.

వ:—నాకిదియంతయు ఇంద్రజాలమువలె నున్నది.

కం:—(లేచి) ఏమిది! ఈ పలుకులయర్థము నా సోదరీయొక్క యష్టమగర్భమున జనించిన పురుషుడు నను జంపుననిగదా కావున్న నా సోదరి బ్రతికియుండినగదా గర్భము ధరించుట యీ యశరీరవాణివాక్యము లేమగునో యెరిగించెదగాక. (అని కత్తినూని రథమెక్కబోవు దేవకిని కొప్పుపట్టుకొని క్రిందకీడ్చి నరకబోవును.

[వసుదేవు డడ్డముగా జని]

బావా కంసమహారాజా! ఏమి యీ ఘోరము ఇంచుక ఆగుము ఇప్పుడే మమ్మిల్లు జేర్చనంటివి. ఇంతలోనే యింతఅన్యాయమా.

కం:—నీవు వేయిమాటలు చెప్పుము నా మనసు తిరుగదు (కత్తినెత్తును)

వ:—(కత్తి పట్టుకొని)

మ. చెలియా లన్నియ ముద్దరాలబల నీ సేమంబె చింతించు ని
ర్మల డీని న్పయలాడుమాటలకునై మర్యాద పోగొట్టి న
త్కుల జాతుండవు పుణ్యమూర్తి వకటా కోపంబు బాపంబు నె
చ్చెలి నోహో తెగవేయ బాడియగునె చింతించురా జేశ్వరా.

ఎంతకఠినహృదయుడవు నను తనుజెంచిన బావను ... పీకనైచునే మరియు.

మత్తకోకిల.

న. నెత్తెలుగాని ...తురువంటి దుత్తమరాలు స
...వనీయచరిత్ర శ్రీసవు బాల నూత్నవివాహ సు
శ్రీవిలాసిని దీనిగంపెతచిత్త నీకదె ప్రమొక్కెదను
గావవే కరుణానుయాత్మక కంసహాననల్లభా.

క:—ఈ మాటలకేమి లెక్కు కత్తివిసిపుడు నా యుద్యమము ...
లించుటకు దేవేంద్రాదులకయిన శరముగాదు.

...:— బావా నీ శక్తి నే నెరుంగనని యా దలంచితివి ఇంచుక తా... నా
...వి వినుము నా మాటలను మన్నింపుము నీ ...
...పగలవా రెవ్వరైనంగలరా నిన్ను బ్రతిమాలుకొనుచు...
నా మనవి చిత్తగింపుము ఏదియో యొక వాక్యమును వి...
...మున ... హత్య కొడంబడుట పాప హేతువుగాదా (...
...రాలు క్షేమ కొడుకు పేరు సోమలింగ ...యట్లు ...
నుయనకాంతయొక్క అష్టమగర్భము నిన్ను జంపు... ...
...లు విశ్వసింపతగునా ఎప్పుడియునను నిట్టివింత ...
...న నిల్లుజరుగునా, ఎవ్వరయిన నమ్ముదురా ...
గాక ఒకరి ప్రాణములతోడి సంబంధ మింకొకరికి నెట్లువచ్చునా.

క్రీ. నేలతోడనుబుట్టు మృత్యువు జనులకు
నల్లినేడైన నూరేండ్లకయిన
దెల్లంబు మృత్యువు దేహంబు వంచత
నందుగర్మానుగుణ్యై శరీరి
మూరు దేహము... ...పురితోడి దేహంబు
బాయును ...పూర్వభాగమెత్తి
వేరొకటిపై బెట్టి నెనుకభాగంబెత్తి
గమనించు తృణజలూకయును బోలె

గీ. వెంటవచ్చు కర్మ వినరమ్మ మునుమేలు
కన్న నేర్ప [illegible]
తలపడిన కార్యతంత్రంబు గలలోన
బాడిలోడ గానంబడునయట్లు.

అదియుంగాక.

కం. కర్మములు మేలు నిచ్చెడు
కర్మంబుల కీడునిచ్చు కర్తలు దనకున్
గర్మములు బ్రహ్మకయినను
గర్మగుడై పరుల దడవగా నేమిటికిన్.

ఓ కంసరాజేంద్రా! నీ వెరుంగని ధర్మంబులుగలవే అయినను స్త్రీహత్య మహాపాతకముగదా.

కం. కావున నరులకు హింసలు
గావింపగ వలదు తనకు కల్యాణముగా
భావించి పరుల నొంచిన
బోవునె తత్ఫలితము పిదప బొందక యున్నె.

నీ కెన్ని చెప్పినను ఈ ధర్మమిచట జరిగితీరవలయును.

వ :—(కన్నీళ్లతో) నే జెప్పెడి పలుకులన్నను వినకుండ నిరంకుశముగ మాట్లాడిన నేమనగలవాడను. నా పలుకుల నించుక నీవు యోచించవలదా! తరువాత విచారించిన ఫలితమేమి.

కం :—అట్లయినచో నీ చెప్పబోవునది వేగ మొరిగింపుము. ఇంకాలో నేమి మునిగిపోవునది గలదు.

వ :— బావా వినుము నీవు సర్వం సహామండలనాయకుండవు నీ కింత యపకృతి నాచరించుటకు దేవేంద్రాదులయినను భీతిజెందుచుందురు. అట్టి నిన్ను నీ చెలియలి యష్టమగర్భము జంపునట. విశ్వసించితినా బావా! సరే అట్లే యగునని యనుకొందము.

కం :—ఏమీ అట్లే యగునా చూడుము (కత్తి నెత్తును)

వ :— (కత్తి పట్టుకొని) ఇంతలోనే యింత తొందరయేల? క[illegible] వినుము. ముందొక్కనాడో గర్భము ధరించి బిడ్డను గనినప్పుడు గదా! నీకు వానివలన భయము జనించును. ఇంత టకాల[illegible] ములు జరుగుట యున్నెన్నడయిన కని విని యెరుంగుదుమా! పోనిమ్ము అందులకొక చిన్నఉపాయము నెరింగించెద వినుము.

కం. లలనకు బుట్టిన కొమరుని
వలనం దగెదనుచు గగనవాణి బలికె సం
చలిగెదవేని మృగగాక్షికి
గల కొడుకుల జంపనిత్తు గ్రమముగ నీకున్.

గావున నీ స్త్రీహత్యామహాపాతకముకూడ నేలపొందవలయును ఇట్లు జరిపెనేని సోదరిని రక్షించినాడవని కీర్తి కొందగవు. నీ మనకారమును బాసెదవు రెండుకార్యములును నెరవేరును. కావున నీకీతిని [illegible] ప్పుము. ఇదే ముచ్చాటికి నా కోరిక.

క :— (తల వంకించుచు తనలో అనును.) "నీ విప్పుడు పలికిన పలుకును తప్పక జరిపించెదవా"

వ :—ఇంకను జరిగించెదవా యనుచుంటివేమి నీ మాట కదురాడుదునా? [illegible] కదరన్నా! ఇప్పుడీ ప్రాణములను రక్షించితివేని ఆ జన్మాంతమును నీ దాసురాలనై యుండకుందుమా తప్పక పుట్టిన కొడుకుల నెల్ల నీ కప్పగించుచుండెదను. రక్షింపుము

క :— జరిపెదచో నన్నెరుగుదువా ఒక్క-వేటున నిరువురి శిరంబు లెగురును.

వ :— ఆ మాత్రము చేసెరుగనా (తనలో) ఇప్పటికీ గండము గడచిన నంతియే చాలును. ముందుసంగతికి దైవమే గలడు.

కం :— సరియే యిప్పటికి విడచిపెట్టితిని పొండు. (అని నిష్క్రమించును)

వ :—అమ్మయ్యా! ఇప్పటికీ విపత్సముద్రము దాటితిమి.

దే :—నాథా! మరల నేమి బుద్ధిపుట్టునో గృహమునకు బోవుదము రండు

(ఇరువురు నిష్క్రమింతురు.) తెర వ్రాలును.



కృష్ణలీల

ద్వితీయాంకము

రంగము—వీధి.

[చెరియొక వైపునుండి అక్రూరుడు, విజయుడు ప్రవేశించుచున్నారు]

విజ:— ఆహా దానవర ఎవ అక్రూరుడా సంతోషము.

అక్రూ:— విజయా యీమధ్య నీవు పట్టణంబున కనబడకుంటివి ఎచ్చటికి బోయితివి. విశేషము లేమి?

విజ:— విశేషము లేమియుండును. పొట్టకొరకు దేశాటనచేయుచు నిప్పుడు గదా! ఇక్కడి విశేషము లేమియో యెరిగింపుము వినియెదను.

అక్రూ:— వెనుకటిసంగతి నీ వెరింగినదే గదా. అనంతరము కొంతకాలమునకు దేవకీదేవి గర్భమును ధరించె.

విజ:— కొంపమునిగినది. మరల నేమి యల్లరి జరిగినది.

అక్రూ:— వినుము. అప్పుడు వసుదేవుడు

ఆ. వె. సుదతి మున్నుగన్న సుతుకీర్తిమంతుని
పుట్టినపుడు కంస భూపతునకు
దెచ్చియిచ్చె చాలధృతిగల్గి వసుదేవు
డాసపడక సత్యమందు నిలచి.

కం. పలికిన పలుకులు దిరుగక
మాయయుక వంచనములేక సుతుల రిపునకున్
గలగక నిష్ఠన ధీరుం
డిల వసుదేవుండుగాక యొసగగలుగలరే.

రా :—అన్నట్లా దుర్మార్గుడా బాలుని జంపెనా యేమి ?

శుక్ర :—వినబోవుచు తొందరయేల అప్పుడు కంసునకెంతధర్మబుద్ధి గలిగినదో చూడుము.

రా :—ఏమన్నాడు దుర్మార్గునకు సద్బుద్ధిగలుగునా.

శుక్ర :—ఇంచుక పుణ్యావేశమువలన గలిగినది అప్పుడు వసుదేవుని కి ట్లు వచించె.

ఆ. వె. కొడుకు నీవు మరల గొనిపొమ్ము వసుదేవ
నెరపు లేదు నాకు నీనివలన
నల్లనీనిక భవ దష్టమపుత్రుండు
మృత్యువంట వధింతు మీాద నతని.

రా :—తరువాత నేమి జరిగినది.

శుక్ర :—ఏమి జరిగెను బా జరుగవలసిన దే జరిగినది వినుము.

సీ. ఒకనాడు నారదుం డొయ్యన గంసుని
యింటికిం జనుదెంచి యేకతమున
మందలో నున్న నందాదులును వారి
భార్యలు పుత్రులు బాంధవులును
దేవకి మొదలగు తెరవులు వసుదేవు
డాదిగాగల సర్వయాదవులను
సురలుగాని నిజంబు నరులుగారని చెప్పి
కంసుకనీవు రక్కసుడవనియు

గీ. దేవమయుడు చక్రి దేవకీదేవికి
పుత్రుడై జనించి భూతలంబు
చెరుప బుట్టినట్టి చెనటి దైత్యులనెల్ల
జంపమనుచు జెప్పి చనియె దివికి.

రా :—అమ్మా కలహప్రియుడెంతపనిచేసినాడు పుత్రకుపుత్రకుల బుద్ధి పుడకలతోగాని పోవునా తరువాత

సూత్ర:—ఆ మాట విని కంసుఁడు

ఉ. తలగెం బావమరంది చెల్లెలి నుదగ్రక్రోధుడై పట్టి బ
ద్ధుల గావించి హరిం దలంచి వెన దోర్త్వీయాదు గన్నట్టి పు
త్రుల జంపెన్నరు నుగ్రసేను యదు సద్భోజాంధకాధీశుని
ర్మలు బట్టెంగడు ప్రాలియేలె జలమూరమ్సారసేనంబులన్

సజ:—హరిహరి యెంతమాట వినవలసివచ్చినది.

సూత్ర:—అనంతరంబు వినుము ఆర్వురుకొడుకుల వధించి కంసుండు
ఏడవగర్భమునకై నిరీక్షించుచుండ నా శిశువుమాత్రము సం
రక్షితుండయ్యె నెట్లంటె భగవంతుడగు లక్ష్మీనాథుఁడు యోగ
మాయను బిలిచి నీవా శిశువును రోహిణీగర్భంబున బ్రవేశపె
ట్టుమని యానతిచ్చిన మహాప్రసాదమని యయ్యోగనిద్ర చని.

గీ. దేవకీదేవి కడుపులో దేజరిల్లు
దీప్తగర్భంబు మెల్లన దిగిచి యోగ
నిద్ర రోహిణి గడుపున నిలిపి చనియె
కడుపు దిగెనంచు పౌరులు గలగఁబడగ.

సజ:—ఈ పర్యాయము కంసుఁడు పెల్లమొగము వై చెనుగాబోలు.

సుకుం:—విను మా గర్భమెట్లో గట్టెక్కెను ఇప్పు డెనిమిదవసా
గర్భము ధరించియున్నది. ఈ గండ మెట్లుగడచునో తెలియదు.

స:—ఇదియు భగవదనుగ్రహంబున తప్పక రక్షింపగలదు. ఈదుర్మా
ర్గున కంతకాలము రాబట్టియే యిట్టి దుర్బుద్ధి పుట్టినది.

సూత్ర:—దేవకీదేవి ఈ యష్టమగర్భంబు ధరించినప్పటినుండియు నొ
తరయొ క్రొత్తతేజస్సుతో ప్రకాశించుచున్నది బంధనమునను.

సీ. వినుతుల మోములు వెలవెల బారంగ
వినుతుల మోములు వెల్వెలుఁబార
యు వైరులకీర్తి మాసి కల్లనగాగ
నాతి మోచూలు సల్లనయ్యె

దుష్టాశయంబులు ఘోరరేఖలు పుట్ట
శ్యామగాత్రున రోమరేఖ మెరసె
జననమానసుల నాహారవాంఛలుదప్ప
వనజాక్షి కాహార వాంఛదప్పె

గీ. క్రమముగ సంఘల్లె రిపులకు క్రమము గమర
జనత వ్యాప్తిల్లె శత్రులు జడనుబడగ
మన్ను రుచియయ్యె జగతికి మన్నుదొంగ
నెలది యుదరంబులో హరి వృద్ధిబొంద.

దే:—విజయ! ఇది ఇట్లుండ నాకొకనిహృదయంబున దినదినము భయము ప్రవర్ధమానమగుచున్నది ఆ కారణంబున నాతడు.

ఆ. వె. పాపరాసిదొడ్డ పనిపుట్టి సిక నెట్టు
లిందుముఖిక చక్రి యెపుడు పుట్టు
పుట్టినపుడె పట్టి పురుటింటిలోనుండగ
జూతు ననుచు నెదురు చూచుచుంటి.

దే:— నాకు చేటుకాల మాసన్నమయ్యెనిది ఎల్లకాలము మేలుకొనియుండ ప్రొద్దుపోవుచున్నది పోదమురమ్ము. (ఇరువురు నిష్క్రమింతురు)

తెర పడి తిరిగి లేచును.

(శ్రీకృష్ణుడు దేవకీయొడిలో నుండును.)

వసు:—(నిద్ర మేల్కాంచి యిటునటు జూచి తనలో) ఏమిది ఈ కారాగారమంతయు నింతకు ప్రకాశమంతముగా గానవచ్చుచున్నది. ఈ యద్భుతకాంతులేమి కన్నులకుగూడ మిరిమిట్లుగొల్పుచున్నవి. ఇంతవింత యెన్నడయిన గంటినే (దేవకీవంకకు జూచి) ఈమె యొడియందింత ప్రకాశమానమానంబగు బిడ్డడెవ్వడు, ఇదంతయు నిజమా లేక నేను కలగనుచుంటినా కన్నులు తుడిచికొని పరికించి చూచి నిశ్చయము నిశ్చయము భగవంతుడే నాకుమారుడై యుదయించినాడు. ధన్యుండను ధన్యుండను అశ్శరీరవాణి పల్కిన పల్కు లబద్ధములుగావు. తొల్లి ...

కుమారుడే కంసాంతకుడగును ఇదిగో నీలమేఘశ్యామలవర్ణము లవిగో శంఖ చక్రగదాయుధములు. ఆహా! నా జన్మసాఫల్యం బొందినది. నా పురాకృతపుణ్యాపరిపాకమే యంతకును గారణము. నా కింక లోపమెద్దియును లేదు.

కం. ఏ నిన్ను నఖిలదర్మను
జానందస్వరూపు సంతతు నపరా
ధీనుని మాయాదూరుని
నూరునిగాగంటి నిట్టి చోద్యముగలదె.

దేవా! నీ మహిమ లెన్న నెవరితరము నా వంటి మూఢ మానవున కేమి తెలియగలదు.

కం. సర్వము నీలో నిదిగా
సర్వాత్ముడ వాదివస్తు సంపన్నుడవై
సర్వమయుడవగు నీకును
సర్వేశ్వర లేవులోను సంధులు వెలిలోన్.

నిన్ను వలంచినకొలది మనం బుత్సహించుచున్నది.

సీ. గుణము వికారంబు గోరికయును లేని
నీవల్ల జగములు నెరిజనించు
తప్పులేదనంచు బలుకుట దప్పుగా
దీశుండవై బ్రహ్మ మీానవైన
నిను గొల్చు గుణములు నీ యానతులు నీయు
భటులు శౌర్యంబులు వాలికనచ్చు
వగిది నీ గుణముల భాగులు నీవని
తోచును నీ మాయలో కొలది

గీ. నీవు రక్తధవళ నీలవర్ణంబుల
జగము సేయు కాన సమయుజూచ
దనరు దట్లు నేడు దైత్యుల ఖండింప
పృథివిగాన నవతరించి తీశ.

దేవ :—(సంతోషముతో తనలో) నా బాలుని యాకారం జూడజూడ భగవదంశసంభూతుం డితడని తప్పక గోచరించును. లేనిచో నీ భుజకీర్తు లెట్లువచ్చును. ఈ శంఖు చక్రము లెట్లు నిర్మితము లగును. నా పుణ్యఫలముచే నారాయణుండు నా గర్భమున నవతరించినాడు (బాలుని ముద్దుపెట్టుకొనుచు) తండ్రీ! నీవు విష్ణ్వంశసంభూతుండవుగాని మానవమాత్రుండవుగావు నీ నైజము తెలియంగ శక్యమే.

ఉ. విశ్వము లీల ద్రిప్పుచును నవిద్యకుం జుట్టమునై నీకు నా
శాశ్వతమైన కాలమిది సర్వము వేడలమందు రట్టి వి
శ్వేశ్వర ; మేలుకుప్ప నిను నెప్పుడుగోరి భజించువాఁడె పో
శాశ్వత లక్ష్మిమృత్యుజయ సౌఖ్యయుతుండి భయుంబుమాస్గనా

మరియు.

వినుకాలమందు విశ్వంబు నీ పెద్ద
కడుపులోన దాచు కడిమిమేటి
నటుడ వీవు నేడు నా గర్భజుఁడవౌట
తండ్రీ! నీ పుట్టువు మున్నె యశరీరవాణి యెరింగింపె.

ఉ. నలినలోచన! నీవు నిక్కము నాకుఁ బుట్టెదవంచు నీ
ఖలుఁడు కంసుఁడు పెద్దకాలము కారయింట నడంచె దు
ర్మలిన చిత్తుని నాజ్ఞసేయుము మమ్ము గావుము భీతుల
నుడిలుసులేక ఫలించె నోచిన నోములెల్లను నీవయై.

సిసు. :—తండ్రీ!

శా. మింటన్ మ్రోక్కసిన మ్రోత తాలిమినిలో మేంగ్రింప మున్నిప్పు డా
యింటం బుట్టెదవంచు కంసుఁడు దౌడ్డిన్ హింసించ చేయుస్న లక్ష
గంటండూరుకు లేదు నీ యుదయ మీ కారాగ్రహము లెన్నాళ్లగా
బంటింపం జెదు రేగుదంచు వడి నీపై నేను పన్నద్దుఁడన్.

కావున నెట్లు రక్షింతువో యెరుంగకున్నవాఁడ. [illegible]
ముఁజేయు కార్యముగాదు ప్రసన్నుండవగుము.

కృ:— సిద్ధమై కనుపట్టును. (దేవకీ వసుదేవులజూచి) అమ్మా! నేను నారాయణాంశ సంభవ నిత్యానందుడను, తొల్లి నీవు పృశ్ని యను మహాపతివ్రతవు. నీ భర్త సుతపుండను ప్రజాపతి. అనేక సహస్ర దివ్యవర్షంబులు మీరిరువురు నా నిమిత్తము తపంబు సేయ నే నప్పుడు ప్రత్యక్షమై వరంబు గోరుమన బిడ్డలు లేనివా రలగుట నా వంటి కొడుకు నిమ్మని గోరినంత నప్పుడు మీకు నేను పృశ్నిగర్భుండను నామధేయుండనై జన్మించితి తరువాత.

కం. అదితియు గశ్యపుడనగా
విదితులరగు మీకు గుఱుచ వేషంబున నే
నుదయించితి వామనుడన
త్రిదశేంద్రానుజుడనై [illegible]

కం. ఇప్పుడు మూడవజన్మను
దప్పక మీ రిరువురకును తనయుండనైతిన్
జెప్పితి పూర్వము మీ యం
[illegible] పై నాకున్.

కావున నొక్క విషయము బోధించెద వినుడు. నాచే ననుజ్ఞాతయైన యోగమాయ వ్రేపల్లెలో నందునిభార్యయగు యశోద గర్భమున నుదయించెను. కావున నీవు నన్ను దీసికొనిపోయి యా బాలిక శయ్యయందుంచి యయ్యోగమాయ నిటకు దోడ్తెచ్చి రమ్ము. పిమ్మట తరువాత జరుగు కార్యములు మీకే తెలియును.

(అని బాలకాకృతిని ధరించును)

దేవ:— నాథా! చూచితిరా భగవన్మాయ. తనకు మనయం దెంత ప్రేమయో యెంతశీఘ్రముగా నిప్పుడే బాలాకృతిని ధరించినాడు.

వసు:— కాంతా! ఇప్పుడే మూడవజాము నడచుచున్నది. వేగిర భగవదాదేశము నెరవేర్పవలయు. జాగుచేసిన నాటంకములు గలుగునేమోయని (అని బాలుని నెత్తుకొనిపోయి) నిలుకడా! ఈ శృంఖలాబద్ధుడనై యున్నవాడను. భగవదాదేశము

నెట్లు నిర్వర్తింపగలనాడను అన్నిటికిని భగవంతుడేగలడు (అని బాలుని స్పృశించుచు నభినయించి) ఆహా! భగవన్మాయ యెంతన ములన్నియు విట్లూడియున్నవేమి భగవంతునకు నాయందు న్న యనుగ్రహమే యింతకును కారణము. బాలు నెత్తికొని (ఆశ్చర్యముతో) యిది యేమి యింత గాఢా కారాగార కవాటము లిట్లు తెరచియున్నవి (అని ముందుకునడచి) యీ భటులంద రును జీవచ్ఛవములవలెబడి మైమరచియున్నారు. ఇచ్చటనుండి దాటిపోవుటకు నిదే మంచిసమయము భగవానుని యనుగ్రహ మున్నచో నేమి యడ్డంకులు రాగలవు? (ముందుకు నడచును)

[వెనుక తెరపడును.]

(ముందుకు చూచి) అక్కటా ఎట్టెట్టో గండములన్నియు గడచి వచ్చితిగాని ఈ యర్ధరాత్రంబున నీ యమునానదిని గడచి యవ్వలకు జేరుట యెట్లు? (ఆ ...) భగవదధీనముగాని కార్యములుండునా (విచారముతో) తల్లీ! యమునా! భగ వంతుని యీ దేశమున వచ్చుచుంటి నన్నవ్వలిదరి జేర్చుము నదీమధ్యముల త్రోవ గన్పట్టును. ధన్యోస్మి (ముందునకు నడ చుట నభినయించి) అదిగో వ్రేపల్లె అల్లదిగో నందునిగృహము వేగ నీ బాలుని యశోదశయ్యాప్రక్క నునిచి యెవ్వరును మేల్కొన కుండ నాబాలికను ఎత్తుకొని వచ్చెదను. తల్లీ! యమునానదీమ తల్లీ! ఈ మార్గ మిట్లే యుంచుము. మరల నే నిట్లనే వచ్చెద

[నిష్క్రమించును.]

[వసుదేవుడు మరల బాలికతో ప్రవేశించు తెరలో]

ఎట్టులో యింతవరకు కార్యమవిఘ్నముగా సాగినది. కావున మరలి యీ బాలికను గొనిపోయి వేగ నా కారాగారంబున జరిగి. దేవకీదేవి నా బాలిక నిడి యేమియు నెరుంగనట్లు నటించెద. (అని ముందునకు నడచి) ఈ కారాగారమున నికను ఎవ్వరును మేల్కొనలేదు (అని చెరసాల లోనికినడచును) తలుపులన్నియు

నెప్పటియట్ల బంధింపఁబడును. (సంతోషముతో, ఈ సంగతి యెవ్వరికిని తెలియదు. నా బిడ్డ కింకేమియు భయము లేదు దేవకి నిద్రించుచున్నది ఈ బాలిక నీమె పార్శ్వమున పరుండ బెట్టెదను (అట్లు చేయును) ఇంక నీ సంకెలను తగిలించుకొందుగాక. (అట్లు చేసి యెప్పటికీవలెనుండును. బాలిక పెద్దగా రోదనముచేయును.)

(నిద్రించుచున్న కావలిభటులు లేతురు)

తామ:—కన్నులు నులుముకొనుచు లేచి పిల్లపుట్టిందిగా మోసు ఉరికి వసదాగినపిట్టలా అరుత్తాంది దిక్కుమాలిన్నిద్దర కాయలేక కళ్లు మూసిపోతున్నాయి తెల్లవార్నియ్యకూడదూ యింతలోనే యింత గోలెత్తాలా జేగిసెప్పకపోతే అయ్య సంపేత్తాడు (తక్కినవారి లేపుట కభినయించి) ఓరే జంఘులూ, ఓరే! ఒరే దంత్రాలా నగేంరా కొంపమునిగింద్రోయ్ (అని ఒకనిమీదబడి కొట్టును)

జం:—(లేచి) ఆయ్యబాబో దెయ్యంగొట్టింది అని గంతులువేయును.

తా:—నీయిల్లు నల్లకాడగాను దెయ్యంగాదు దేవతగాదురా నేన్రా దేవకమ్మ నీళ్ళాడిందిగామోల్రా పిల్లెడేడుసిసుట్టం లేదంటోయ్.

జం:—నాకు కలేరాందే యినమట్టానిక.

తా:—ఓరీ దున్నపోతా కల్లోయిమనవుంటన్రా ఆసి నెత్తి గట్టిగా బట్టుకొనిమెను యీ పాలి యినపడుతుందో లేదో.

జం:—అవున్రోయ్ యెంత సేపయిందేంటి రాజగారితో సెప్పకపోతే సంపెత్తాడుసుమా పద పద.

తామ:—ఓరే యీళ్ళిద్దరూ బోరెంపోతుల్లాగ బడి దొల్లుతూంటే మనమెళ్ళి సెప్పడమేం అళ్ళని లేపి పంపిద్దాం లేస్తు.

జం:—ఒద్దురా ఒద్దురా యిలాంటివి సెపతే రాజుగారు బవుమతియిత్తారురా యింతశమపడి ఆ బవుమతి యీళ్ళ మోగొట్టడవేం మనవే తెచ్చుకుందాం నడు. (తక్కినవారిద్దరును లేచి) గాడిదకొడుకల్లారా బవుమతీలంతా మీరే దొబ్బుదాం అనుకున్నార్రా ముందు మనవే యెళ్లి సెపుతాం: (అని ఇరువురును పరుగెత్తును)

జగ. — ఓకేయ్! మనంగూడా యీళ్ళకన్న ముందు తగుసెట్లు కోటలోకి
రారా (తప్పించుకొన ఇరువురు పరుగెత్తుదురు) (తెరలో)
నీ దుంపతెగ ముందలుతూంటే పడగొడతావురా. (తెరలో)
అయ్యబాబోయ్. కాలిరిగ్గొట్టేసినాడ్రో చచ్చిపోతా బాబోయ్.
(నిష్క్రమింతురు.)

రంగము — కారాగృహసమీపము.

(ఖడ్గహస్తుడై కంసుడును, మంత్రులు మొ॥వారు ప్రవేశింతురు.)

కం: — ఏమిరా తామ్రకేశ! ఏంతసేవయినదిరా పిల్లను చూచి?

తామ్ర: — చిత్తం చిత్తం. ఇప్పుడేనండి బాబూ సూత్రంలోకి పోయి
గేసుకొచ్చాం మా రాజా.

కం: — నీవు చూచితివా? నిజము చెప్పు.

జడ: — లేదండి లేదండి యీడు సెప్పాడుబాబూ.

కం: — వెధవా చూడకుండ చెప్పుటకు వచ్చితివిరా! (కొట్టును)

తామ్ర: — సామీ పిల్లేడుపు యినమండి ఈళ్ళను సేనానుండి అక్కడ
నుంచి సామోరువద్దిరికి వచ్చామండి అదిగో వింటే సేల్లుడు వి
బడుతుంది సూడండి (పిల్ల యేడుపు వినబడును. ఏడ్పు విని కం
సుడు రౌద్రాకారయుతుడై) ఇన్నాళ్ళకు నా మనశ్శల్యము వ
నుగాక (అని ముందునకు నడచి దేవకిఒడిలో నేడ్చుచున్న
పాపను లాగబోవును)

దేవ: — అన్నా యెంతపాప మొడిగట్టుకొంటివి నాయొక్క వాక్య
మాలించి నన్ను మన్నింపుము నాపై గల ప్రేమంతేమాయెను.

కం: — నీ బూటకపుటేడ్పులకు నేను కరుణించువాడనుగాను ఆ రాలు
నిటు దెమ్ము నా ఖడ్గమున కాహారము చేసెదను.

దేవ: — అన్నా కంసమహారాజా!

ఉ. అన శమింపుమన్న తగ దల్లుడుగా డిది మేనగోడలా
మన్నన సేయుమన్న విను మాలిని జంపుట రాచపాడి గా
దన్న సుకీర్తినై మనగదన్న మహాత్ములువోవు లోకవ రో
వన్న భవత్సహోదరిగదన్న నినున్ శరణంబు చేసెదన్.

కం:—దుర్మార్గురాలా నీ యన్న ప్రాణములకంటె నీ శిశు ప్రాణము లెక్కువని దలంచితివి గాబోలు నిన్ననసేల యింతకాల మూరకొనుట నాదే పొరపాటు ఇచ్చెదవా లేదా యని లాగికొనును.

దేవ:—అన్నా! అన్నా! యించుక ముందువెనుక నాలోచింపుము. కార్యముమీరిన యనంతరము విచారించిన ఫలితములేదు నీవు పెట్టినభిక్షగాదలంచి చిరకాలము నిన్నే దలంచుచుండెదను.

కం కట్టా యార్వురు కొడుకుల
బట్టి వధించితివి యాడుబిడ్డ యిది కోడల్
నెట్టన జంపగ వలెనే
కట్టడితి గదన్న యన్న కరుణింపగదే.

అన్నా పుత్రుండయినచో నీకు సంతోషముగానే యిచ్చియుం దును గాని యీ పసికూనవలన నేమియపాయము రాగలదు.

కం. పుత్రుడు నీ బ్రతుకునకును
శత్రుండని వింటిగాన సమయింపదగుఁ
బుత్రికలకును నోచనయితిని
పుత్రయసంబు. జేసి పుణ్యము గనవే.

అన్నా! ఈ యాడుపడుచునైనను నాకు విడచిపెట్టగూడదా.

కం:—పాపచిత్తా! దుష్టా! యెన్నిసాగులు చెప్పినను నా యంతమును గోరుచుంటివి. ఈ పసికూనకొరకై బాల్యమగణము నాసించుచుంటి గాబోలు. అష్టమగర్భ మేదియైన నేమి హరించునని చెప్పె గదా! యిది బాలికయైనను చంపక విడువను.

దేవ:—సోదరా! ఈ పసికూనను దయచేసి పుణ్యము గట్టుకొనుము.

(బాలికను చంపుకొనబోవును)

వసు:—బావా! ఈ బాలికచే నీ కేమి కీడు గలుగగలదు. ఇదివరకే [illegible] జంపితివిగదా ఈ యాడుపిల్లనయినను విడచిపెట్టుము.

(కంసు ఆక్షేపించును.)

వసు:—(ఇరువురను చేరియొక ప్రక్కకు గొనిపోయి) ముద్దుగుర్రాలా! మిమ్ముల నాడు రక్షింపుమంటినని యింత కండకావరము. ఒక్కబాలిక ప్రాణంబులకై రారాజు మరణంబున కిచ్చగింతివే ఇంత కుటుంబములని దేహమియున్నచో ఆనాడె మిమ్ముం ఎముని రథతులుకా జేసి యుండును. ఇంతకు సంతసింపక ఈ రీతి యల్లరిచేయుచురా మిమ్ములగూడ నీశిశువుంబో జంలై చెదను. [కత్తి జళిపించును.]

(దేవకీ వసుదేవులు హా! యని భూమిపై బడుదురు)

కం:—(తక్కువవారలను జూచి) చూచితిరా ఈచోద్యము. ఈ విహా ప్రాణములకై నా చావున కిచ్చగించుచున్నారు లాని కత్తి నెత్తి బాలికను విచ్చుపుదబడవేయు నా బాలిక క్రింద పడక ఆకాశమున కెగసి కాళికామూర్తియై కనబడును. (విస్మయుడై కత్తి మును క్రింద బారవైచి తనలో) ఆహా ఏమి ఈ యాశ్చర్యము బాలిక యనుకొంటిని గాని భద్రకాళియైనదేమి తానే కాదలప దైవ మింకొకటి దలచెనన్నట్లు జరిగినది. అదిగో యేదెయో పలుకుచున్నది (ఆకాశమునందు చూచుచున్నాడు ఉండెమను చూచును. ఆకాశమునుండి) ఓరోరి మూర్ఖుడా! కంసాసురా! బాలఘాతకా! నీ క్రూరకృత్యములకు ఫలం బనుభవించెదవు లెమ్ము.

క. తెంపరివై పొరిం బొరిని దేవకిబిడ్డల చిన్నికుర్రలన్
జంపితి వింకనైన నుపశాంతి వహింపక బాలమీద నె
క్కొంపితి విప్పుడో యదియు బీరమొ నావగ న్వసించితవ్.
ఓరోరీ కంసహంతకా వినుము.
జంపెడి నిన్ను ద్రోకవిడిన చక్కనితే నొందెడువాడు దుర్మతీ!

[అంతర్ధానమగును]

కం :—(హా కృష్ణయని క్రిందపడి లేచి) అక్కటా! ఈ భద్రదకాలీనా కృత్యము మహాపాతకములనియే తోచుచున్నది విధివిధాన మేమో ననుకుందురా అక్కటా! నే నెంతపాపాత్ముడను కొడుకైతిని. నా యట్టి కులఘాతకుడు ప్రపంచమునగలడా? కటకటా దేవకీ వసుదేవుల నెంత బాధించితిని ఈ పాపఫలమంత కట్టికుడుపక మానా (ఆదరముతో కన్నుల నీరుపించుచు దేవకీ వసుదేవుల సంకెలలు తీసివైచి యిరువుర వైపు తిరిగి సోదరీ! బావా!

ఉ. పాపుడ బాలఘాతకుడ బంధువిరక్తుడ దుష్టచిత్తుడన్
గోపకులన్ జరన్మృతుడ క్రూరుడ బ్రాహ్మహంతభంగి యా
పాపుల జంపితిన్ బయలి పల్కుల నమ్మితి సాధులార నా
పాపము లుగ్గడింప కృపాపరులై కనరే క్షమింపరే.

సాధులారా! విధివిధాన మట్లు జరిగినది గాని నే జేసిన దేమియును లేదు. వినుడు.

కం. పగతురు జెరచితి ననుచును
పగతురచే జెడితిననుచు బాలుడు దలచున్
పగచెలుములు లేవాత్మను
బగచెలుములకీలు కర్మబంధమునుండి.

వసు :—(తనలో) ఇప్పు డెన్నిధర్మంబులు వాక్రుచ్చుచున్నాడు ఇప్పుడు వీని కనుకూలంబుగానే ప్రవర్తింపవలయును.

కం :—ఆర్యులాలా!

మ. ఒక్కెడ ప్రాణులందరు నిజోచితకృత్యములు గోలె త్రిప్పగా
నొక్కరమేమునం బొడమి నక్కసితోవల రాక్షసోకలు
ఒక్కులబొందుచుందురు చేరరు సంసృతితోడ బాయక
నెక్కుడుహంత మీ శిశువు లెక్కుడివారాన్యులు సూర నేరకన్.

సోదరీ! నే చేసిన కృత్యముల మరచి నన్ను క్షమింపుము.

దేవ :—సోదరా! కాలవైపరీత్యమునకు మనమేమి చేయగలము.

కంసు:—బావా! వసుదేవా! ఊరడిల్లుము.

వసు:—విచారమేల?

శా॥ బావా నీ వచనంబు నిక్కముసుమీ ప్రాణులెతజ్ఞానులై
నీవేసంచును లోభమోహానుడభీ నిర్మిక్త తామోదశో
కావేశంబుల నొందొరుం బొదసురే కాకారుడై సర్వరూ
పాపిష్టుండగు నీశ్వరుం డెలిగు లేగనోర్వ్యావిభ్రాంతులై.

ఇంతకు నే వొనర్చిన దేమిగలదు భగవద్విలాస మనంతముగదా!

కం:—బావా! యింక మీ యిరువురును మీ యిష్టానుసారంబుగా
సుఖంబుండుడు సౌధంబున కరుగుడు.

(దేవకీ వసుదేవులు నిష్క్రమింతురు.)

మహామాత్యా, మంత్రులారా వింటిరిగదా ... వాక్యములు ... దట్లు జరుగబోవునో తెలియుట లేదు ఇంత విపరీతము ... గునని కలనైన నెరుంగనయితిని. నిష్కారణము గా దేవకీ వసుదేవుల బాధించితి.

మంత్రు:—దేవా! యేల విచారించెదరు స్వప్రాణరక్షణార్థము ... నెడు కార్యము లొనరించినను దోషము లేదు.

కంసు:—మంత్రులారా! యిట్టి భయవాక్యములు వినుచు ... విచార ... ంగా నుండుట యెట్లు?

మంత్రి:— రాజేంద్రా! యీ మాత్రమునకే విచారించుచున్నారా. మెచ్చటనో బాలకుడై పెరుగుచున్నాడనిగదా ... కాళి వచించినది. గావున,

కం. ఇట్టియిన దడవ నేటికి
పట్టణముల మండలంపు పల్లెల నెల్లన్
బుట్టుడి పెరిగెడి శిశువుల
బట్టి వధించెదము మమ్ము బంపు మనీశా.

మం:—ఈ యుపాయము యిక్కని శ్రేయస్కరము ...

ను శత్రువును మిగిల్చియుండుటతగదు మిగిల్చినచో ... కరచుచుండును. మరణశేషము ఋణశేషము శత్రుశేషము నుంచగూడదని పెద్దలు వచించుచుందురు. కావున,

మ. భవదీయోజ్జ్వల బాహుచాపలవలన ద్బాధావళీ ... దివిజాధీశ్వరు ... క్రియయంజనిరో యే దేశంబులం దాగిరో శివునిం ... బ్రహ్మ జెందిరో హరిన్ సేవించిరో ... త్రివనాంతరంబుల ... నిల్చిరో మనము శోధింపంబనిగున్ వల్లభా.

మాయా :—నిశ్చయము. దేవత లతికుత్సితులు అనేకమాయోపాయము లెరింగినవారలు ఇప్పు డెంత మనకు నణగియున్నను,

కం. నొచ్చిరి శాత్రవు లనుచును
విచ్చలవిడ దిరుగవలదు విలిధాకృతులన్
ప్రచ్చిలి వత్తురు వారలు
నచ్చినయందాక మరువ జన దధిపునకున్.

అందుకు ఆ మాయకాడగు చక్రి నంతరించ ... కొందింతు ... మనము గుండెలపై చేతులువైచుకొని నిదురించుటకు వీలుపడదు

మ. అమరశ్రేణి సెల్ల చక్రి ముఖరుండా చక్రి ... దసురుల్గోవులు భూమిదేవతలు ధీయామ్నాయకారుణ్య ... త్యములున్ ... పాదమంబులు శ్రద్ధాశాంతులు ... హాము లిన్నింటి సంహరించిన నతం డంతంబునుం బొందెడున్.

కం :—మంత్రిసత్తమా! నీ వనినది నిశ్చయము. నాచే నోడింపబడిన యమరులందరును చక్రి సహాయ్యంబున నన్నెట్లయిన నంత మొందింప ప్రయత్నించుచున్నట్లు వెనుక నారదుండు డెరింగించెను. కావున నా చక్రిసహితముగా దేవతల నంతమొందింపవలయు లేనిచో నెప్పటికైన నపకారము చేయకమానరు. గావున నో మంత్రులారా!

సీ. బ్రాహ్మణ సేవయు భగవదారాధన
నెంచువారలను బాధించవలయు
ఆశ్రమధర్మంబు అనుగంటునట్టుగా
ధ్వంసంబుగా జేసి వనరవలయు
వరతపోధనులను బలుబాముల న్బెట్టి
బ్రాహ్మణత్వంబును బాపవలయు
పుణ్యతీర్థంబులు పుణ్యాశ్రమంబులు
చెరపి ధ్వంసంబుగా జేయవలయు
గీ. దేవతలనెల్ల పట్టి బాధింపవలయు
అష్టదిక్పతులను వారి యమచరులను
బ్రహ్మ విష్ణు మహేశుల నుంచవలయు
నొంచి కారాగృహంబున నుంచవలయును.

సుం:—ఇంతకన్న మహాభాగ్య మేమికావయును.

ఉ. చంపుదుమే నిలింపులను జంకెల రంకెల తావపావళిం
బంపుదుమే కృతాంతకునిపాలికి క్రేపులతోడ గోవులం
ద్రుంపుదుమే ధరామరుల దోలుదుమే నిగమంబుల న్నిరా
రింపు మేవసుంధర హారింపుదుమే జననాథ సంపుమా.


కం:—ఓ మంత్రులారా! నా యాజ్ఞగా మన సామానాయకులందరి
తోడను నిర్వర్తమానం జేరగించి దేశంబులన్నియు గాలించు
వెతకుమని యెరిగింపుము. పూతనాది రాక్షసులకుగూడ తెలు
పుము. ఏడుసాయంచేతనైన నా హరిని వధించి సంతోషపరుపుము.

మం:— చిత్తము. చిత్తము. అట్లే యొనరింతుము.

కం:—కాల మతిక్రమించినది పోదమురండు.

[అందరు నిష్క్రమింతురు]

(తెర పడును.)



కృష్ణలీల

తృతీయాంకము

రంగము—నందుని మందిరము.

(తొట్టెలో కృష్ణుండు నిద్రించుచుండును.)

[రాధ, యశోద, రోహిణి, కమల మొదలగువారు కూర్చుండుదురు.]

కమ :—ఏమమ్మా యశోదా! నీ పుణ్యమే పుణ్యము నీ భాగ్యమే భాగ్యం పూర్వజన్మము నెంతతప మాచరించితివోగాని లేకున్న నింత సుందరాంగుడు పుట్టునా!

రాధ :—ఏమే యీ యందమునకే యెంతపలుకుచున్నావే ఇందరును అందమీ బుగ్గలలో రామచిలుక.

యశో :—పోనీలెద్దు మాకందమేల ఇంత బ్రతికి బట్టగట్టి భాగ్యంతో సంతియే చాలును.

రోహి :—రాధ మన బాలకృష్ణుని మేనత్తగదా ఎంత యందగాడైనా డయిననేమే అల్లునకు అత్తకు తప్పునా.

రాధ :—ఊరకే అందునుగాని గోపాలకృష్ణుని పిడచు యొక్క తీరు మయినా నుండగలనా.

యశో :—ఇంత కురూపుడయిన పుత్రుని గనినందులకు శోధనచేయు చుంటివా పోసిమ్ము. కాకిబిడ్డ కాకికి ముద్దు.

రాధ :—వదినా హాస్యమున కన్నమాటలు కింతకోపము రావలయునా?

యశో :—నాకేమి కోపమువచ్చినది. ఎట్లున్నను ఎవరిబిడ్డ వారికిముద్దు అని నేనన్నానుకదా.

కమ:— ఎందుకమ్మా మీరు గ్రుద్దులాడెదరు. ఉన్నయిద్దరిలో నొకర్తెకి కయినను బోవునా రాధ కల్లుడుగనుక పేళాకోళము లాడుచుండును. ఆమాత్రమునువారు మెచ్చగలరు.

రాధ:— కమలా! మనవారదిగో పాలకావిళ్ళతో ముందుగనుంచి ఇంటికి వచ్చుచున్నారు. పోదము వచ్చెదవా.

కమ:— అలాగే నడు యశోదా ఆనక మరల వచ్చెదమమ్మా మాసగి వారింట్లకు వచ్చుచున్నారు పోయివచ్చెదము.

యశో:— అప్పుడే వెళ్లెదరటే పోనిండు మధ్యాహ్నము తప్పక వస్తారా వదినా?

కమ:— మాకు మాత్ర మేమిపనిగలదు. అలాగే వచ్చెదములే.

యశో:— రాధా! కమలా! మధ్యాహ్నము మన చిన్నకృష్ణునకు జన్మదినోత్సవము చేయవలయు. మీరు రాకున్నచో నాకు సంతోషము గలుగదు. తప్పకుండా రావలెనుసుమా.

[రాధా కమలలు నిష్క్రమింతురు.]

(దూరముగా పూతన ప్రవేశించును.)

పూత:— (తనలో) అక్కటా ఎన్ని దేశములు దిరిగితిని, ఎన్ని గ్రామములు వెదకితిని ఎచ్చటను ఆ కంసుని విరోధియగు బాలకుడు గాననగుటలేదు. ఈ పల్లెయం దెప్పుడోనోయి శిశువు సమాచారమించుక దెలిసినది. ఇందాక గొల్లసడుచును కొందరు నందయశోద చిన్నమగవాని గనె చూచి వత్తమమ్మ సందర్శించుటకని చెప్పుకొనుచుండిరి. ఆ బాలుడే ఈ బాలుడై యుండవచ్చును. చూచివచ్చుట మంచిది, (ఆలోచించి) ఈ రూపముతో నచటికి బోవుట మంచిపనిగాదు. సుందరి వేసముతో నేగి యిసుబాలుతకుఁడే యయినచో అంతకునిసన్నిధికి బంపివచ్చెదను. (తెరలోనికరిగి సుందరివేషముతో ప్రవేశించును) అదిగో యశోదాగృహముసగ్గరకేగి చూచెదనుగాక. (ముందునకు నడచును.)

గోపి:— ఆహా! చూచితివా! ఆ వచ్చుచున్న కాంతను ఏమి దాని హొయ్యారము, ఎంతచక్కదనము.

మత్తకోకిల.

క్రాలుకన్నులు గుబ్బచన్నులు గంగువాండసి చందురుం
బోలు మోమును గల్గులేదను బుద్ధిహీనని కౌను హే
రాళమైన సిఱుంగు పల్లవరాగి పాదకిసలయంబులున్
జాల దొడ్డగుకొప్పు నొప్పగ సర్వమోహనమూర్తితోన్.

యశో:—చూచి ఔనే యెవ్వరో యిటే వచ్చుచున్నది.

పూత:—నా చమత్కారమంతయు చూపవలయు, వయ్యారముగా నడచి ఏమమ్మా యశోదమ్మవు నీవేనా?

రోహి:—అవును. యీమెయే యశోద.

యశో:—చూడనీయక యేమమ్మా అదిగో తొట్లెలో నిద్రించుచున్నాడు

పూత:—ఏడీ ఏడీ అని తొట్టెదగ్గరకు బోవును.

యశో:— కూర్చుండవమ్మా! నిద్రించుచున్నాడు. లేచినతరువాత చూతువుగాని లేవమ్మా ఇంతతొందరబడెద వేల.

పూత:—ప్రొద్దెక్కిపోవుచున్నది. నే బోవలెను. (దగ్గరగా బోవును)

రోహి:—చాలులే చెప్పుతూడుంటే వినబడదా ఏమి నిద్రపోతూంటే లేచేదాకా ఉండలేవా పనియున్నచో మరలరమ్ము.

పూత:—(కృష్ణునిజూచి తనలో ఈతడు తప్పక యసురాంతకుడే. నే నా పని నెరవేర్చుకొని పోవలయును.) తొట్లెదగ్గరగా నేగును.

యశో:—(అడ్డముగానేగి గట్టిగా) నీకు చెముడా ఏమి చెప్పుతే యేక్కు యేడ్చి నిద్రపోతూంటే అప్పుడే లేపెదవు.

పూత:—ఏమమ్మా! మీ చోద్యాలు నీవే పిల్లలను కనిపెంచునుం టివిగాబోలు యీ పిల్లవాని బంగారమంతా నా కంటుకుపో తుందా యేమి యింకెవ్వరును పిల్లలను గనుటలేదా పెంచుట లేదా చూడడానికివస్తే యింతయల్లరి చేస్తున్నారు (అని తొట్లెలో చేతులుపెట్టి) గోపాలకృష్ణా! గోపాలకృష్ణా! రా రాయనా! నిన్ను జూడవలయునని యెంతయో సంతోషంతో నేను రాగా మీ వారలు కోపించుచున్నారు. లే నాయనా!

రోహి:—నీ కేమి మతిపోయినదా ఏమి ఎంతగొడ్రాళ్ళయినను నిద్రించు పిల్లవానిని లేపుదురా చాలు చాలు విడిచిపెట్టుము.

కృష్ణ:—ఏమిటమ్మా యింతరవ్వ చేసెదరు. (లేవతీసి యెత్తుకొనును)

యశో:—ఎక్కడిదో మొండిదానివలె నున్నావు. ఆడదానికి యింతపొగరుమోతుతన ముండకూడదు.

పూత:—(వినిపించుకొనకయే) నాయనా! తండ్రీ! యేడవకనాయనా నీకు ఆకలివేయుచున్నదా బాబూ (వడిలో కూర్చుండబెట్టుకొని) కొంచెము పాలు త్రాగు నాయనా.

కం. నా చనుబాలొకగ్రుక్కెడు
నో చిన్నికుమార త్రావు మొయ్యని బిడవన్
నీ చెలువ మెరుగ వచ్చును
నా చెలువము సఫలమగును నళినదళాక్షా.

యశో:—ఛీ! ఛీ! ఎన్నిచెప్పినను వినిపించుకొనవు. మా అబ్బాయికి నీవు పాలు యివ్వనక్కరలేదు. చాలు చాలు పదు (ఆ బాలుని లాగుకొనబోవును. పూతన బాలుని విడిచిపెట్టకుండును.)

రో:—ఇంత మొండిదానవని తెలిసినచో మర్యాదగలదానవని రానిచ్చితిమి. నీ పాలు త్రాగకపోయినచో మా బాలుని కాకతీసిపోదు. పాలూ వద్దు గించెలూ వద్దు యీపాటి వచ్చినదారి నేగుము.

కృ:—ఓహో పాలుద్రాగిపోతానంటే అల్లరిచేస్తారేమి [కృష్ణునకు యేడ్పువచ్చును] భయములేదు నాయనా యేడవకు కొంచెం పాలు త్రాగి పరుండువుగానిలే [పాలు కుడుపుట నభినయించును.]

(కృష్ణుడు యేడ్పుమాని పాలు త్రావుట నభినయించును.)

యశో:—రోహిణి! పిల్లవాని సినతలకు దీసికొనిరమ్ము. యీ మొండి రాక్షసి మెల్లగా యిచ్చునట్లులేదు లేనిచో వీధిలోని మగవారి నైనను పిలువుము. తొందర ముదిరి యీసారి పిల్లి యగుచున్నది.

పూ.—(తనలో) ఓహో యింక నాలస్యము చేయకూడదు. ఇంక వారు కేకలువేసిన నల్లరి యగును. యీ లోపుననే నా పని

నెగవేర్చుకొనవలయును. కృష్ణా కృష్ణా తాగు నాయనా కడుపు నిండ పాలు తాగి కదలకుండ పరుండువుగాని (పాలు కలుపుట నభినయించి) అబ్బాబ్బ రక్తముగూడ పీల్చుచున్నాడేమి అయ్యయ్యో బాధగా నున్నది చాలుచాలు వదలిపెట్టు అయ్యబాబోయ్ చంపకుము నీగులు తోడుకొనిపోవుచున్నవి.

(కృష్ణుడు నవ్వుచు వదలిపెట్టక త్రాగుట నభినయించును.)

యశో:—రోహిణీ యిది యేమే యిట్లు గోలపెట్టుచున్నది.

పూత:—రక్షింపుము రక్షింపుము నా చన్ను వదలిపెట్టుము. నీ వందరి బాలురవంటివాడవుగావు. ప్రాణములు పోవుచున్నవి బుద్ధి గడ్డిదిని వచ్చితిని విడిచిపెట్టుమని గెంటబోవ బాలుడు విడువక స్తనములు గట్టిగాలాగును) అయ్యో అయ్యో నీవని యెరుంగనయితిని బాబోయ్ పెద్దకేకవయిచి పెద్దకొండవలె రాక్షసరూపముతో నేలబడును. (కృష్ణుడు నవ్వుచు దానిపయిబడి గంతులు వేయుచుండును.)

[యశోదా రోహిణీలు పెద్దకేకలు వేయుచు రాక్షసి రాక్షసి యని వీధిలో గోలచేయుదురు. నందాదులు ప్రవేశింతురు.]

యశో:—(నందుని జూచి కృష్ణుని చూపి) నాయనా గోపాలకృష్ణా! రాక్షసి రాక్షసి యిలారా బాబు చూచుచూ నూరకుండెదవేమి (నందుడేగి కృష్ణుని దీసుకొనివచ్చును. యశోద కృష్ణుని నెత్తుకొని) తండ్రీ! యేమిరా బాబూ జడసికొనలేదుగద నాయనా.

నం:—(రాక్షసిని చూచి) ఈ రాక్షసి కుర్రవాని నాపహరించుటకే వచ్చినది గాబోలు చంపుడి చంపుడి (గొల్లవాండ్రందరును కర్రలతోను కత్తులతోను కొట్టుదురు.)

గో:—పట్టండిరా పట్టండి చచ్చింది యీడ్చిపారేయండి.

(అందరు దాని నీడ్చుచు పోవుదురు)

యశో:—రోహిణీ పిల్లవాడు జడుసుకున్నట్లున్నాడు యేమిచేయుదునే అమ్మా (కనుల నీరునించును)

రోహి :—అక్కా! యెందుకే నివ్వారిస్తావు జబ స్తే రక్ష కేసుగట్టిదాంతో కాసింతపేడ దిగదుడిచి పారేస్తా (పేడ నట్టుకొని పారవేయును)

(కృష్ణుడు కొంచమేడ్పు మానియుండును.)

(మూరముగా శకటాసురుడు ప్రవేశించి) పూతనను జంపినసూాయకు డింకున్నాడట వాని నెట్లయినజంపి కంసునికి సంతోషము గలిగించెదగాక (ముందునకు వచ్చి) అదిగో ఆ యుయ్యాలతొట్ల యం దంతర్గానుడై యుండి బాలుని పరుండబెట్టినప్పుడు నలిపి నలిపినట్లు నలిమినై చెదగాక. (అని పోవును)

యశో :—ఏమే రోహిణీ యెంతలాలించినను యేడ్పుమానకున్నాడేమే

రోహి :— తొట్టెలో పరుండబెట్టి చూచెద పిల్లు తెమ్మా. (కృష్ణుని తొట్టెలో పరుండబెట్టి యూపును. యేడ్పుమాని పరుండును)

కృష్ణు : (తనలో) శకటాసురుండీ యుయ్యాలతొట్టె నాశ్రయించె ను ... నే నెప్పుచున్నట్లు నటించి వీనిని తన్ని చంపెదగాక.

(అని యేడ్చుచు కాళ్ళతో శకటాసురుని గట్టిగా తన్నును)

(శకటాసురుడు అర్చుచు మడియును.)

యశో :— అయ్యయ్యో యని (కృష్ణునివైపు దిరిగి) రోహిణీ రోహిణీ మరల రాక్షసు డేతెంచినాడు. మరల నింక నను ... క్రిందబడినాడు. ఇది ఏమిమాయయో గాని నాకు భయమేస్తున్నది.

రోహి :— ఇదియంతయు రాక్షసులమాయగాని వేరొకటు కాదు.

యశో : (కృష్ణు నెత్తుకొని) నా నాయనకు బాలగ్రహంబులు ... గ్రహావేశ దృష్టులను పిలువుము.

రోహి :— అలాగే పిలిపింతము. ముందు వాకిటికి పోవుదముగాకా.

(ఇరువురుగ కృష్ణు నెత్తుకొని ముందుకు నడతురు)

[అప్పుడు సుడిగాలిపేచి కృష్ణుని నాకసమునకు నెత్తుకొని పోవును.)

యశో :—(ఏడ్చుచు) అయ్యయ్యో కృష్ణా నాయెన్నడును ... నీ ప్రాణమునకు ఈ సుడిగాలి ఎచ్చటనుండి వచ్చెనో !

కం. సుడిగాలి వచ్చి నిన్నున్
సుడిగొని కొనిబోవ మింట సుడిసుడి సొనుచున్
బెడ గడరెడి నా ముద్దుల
కొడుకా యెట్లుంటి వీవు ఘోరంబకటా.

నా ముద్దు తండ్రి నే నెన్ని జన్మ లెత్తినను నీ వంటి కుమారుని గాంచగలనా! కటకటా! నా వంటి నిర్భాగ్యురాలు ఈ భూమిని లేదు. నాయినా ఎచ్చట బడెదవో గదా తండ్రీ కృష్ణా!

రోహి:—అక్కా! ఏల విచారించెదవు మనకృష్ణున కేమియు భయము లేదు. యిది నిశ్చయమైన సుడిగాలిగాదు రాక్షసమాయ అదిగో చూడుము రాక్షసుడు ఎత్తుకొనిపోవుచుండ వాని కంఠమును బిగియబట్టి మన బాలకృష్ణుడు క్రింద కీడ్చుచున్నాడు.

యశో:—ఏడీ! నా ముద్దుకృష్ణు డేడీ?

రోహి:—అదుగో చూడుము రాక్షసుడు క్రిందను మనకృష్ణుడు పైనను గూలుచున్నారు. (రాక్షసుడును కృష్ణుడును క్రిందబడుదురు) రాక్షసుడు కొండవలె నేల చచ్చినాడు అదుగో గోపాలకృష్ణుడు గంతులు వైచుచున్నాడు. అక్కా మనకు ప్రమాదమేమియుంగలదా

కం. రక్షణములేక సాధుడు
రక్షితుడగు సమత జెసి రాక్షసులందున్
రక్షణములు నొసగలిగిన
శిక్షితుడగు ఖలుడు పాపచిత్తుండగుటన్.

[శ్రీకృష్ణుని నెత్తికొనివచ్చి యశోద కిచ్చును]

యశో:—నా వరాలతండ్రీ! నా ముద్దులమూటా నా కుమారా మేము పూర్వభవంబున నెంతపుణ్యము చేసియుంటిమోగాని లేకున్న నా బాలకృష్ణుడు నాకు దక్కునా రోహిణీ మన పూర్వపుణ్యఫలం బెంతని వర్ణింతును.

మ. గతజన్మంబుల నెందుబుట్టితిమో యాగశ్రేణు లేమేమి చే
సితిమో యెవ్వరికేమి పెట్టితిమొ ఏ చింతారతిం బ్రొద్దుపు

చిచ్చితిమో సత్యము లేమి పల్కితిమొ యేసిద్ధప్రదేశంబు ద్రో
క్కితిమో యిప్పుడు [illegible] మీదటన్ గృష్ణార్భకు నిర్భయున్

ఇంక మన మిటనుండి బోవుదము రమ్ము. (ఇరువురు నిష్క్ర-)

రంగము—గ్రామములోని రచ్చచావడి. నందుడు గొల్లలు ప్రవేశింతురు

నం:—మిత్రులారా! మన గ్రామమునకు కొన్నిదినంబులనుండి రాక్షస మాయలు గలుగుచున్నవి.

1 గో:—నిజము నిజము. రాక్షసమాయలతో మన మెన్నాళ్ళు బాధ పడగలము యేదియో దారి చూచుకొనవలసినదే.

2 గో:—అయ్యలారా! మన పల్లెయందు దుశ్శకునములు చాలగ గనబడు చున్నవి. యింక నిచ్చట నెట్లుండవచ్చును. జూచితిరిగదా.

ఉ. ఇక్కడ నుందురే మనుజులీ మనకృష్ణుని కెగ్గుసేయగా
రక్కసురాలు చన్నొసగె [illegible] సుడిగాలి వీచెం బె
[illegible] యందరు [illegible] దప్పెజాలు నే
డెక్కడికైనం బోవలయు [illegible] గోపకులార వింటిరే.

నం:—మిత్రులారా! నిశ్చయముగా మన మిచ్చటనుండి పోవలయును. రాక్షసులు మనయందు కక్షవహించియున్నారు. యేదియైనా మంచి నెలవు కని [illegible].

1 గో:—నాకు తోచినవిధం బెరింగించెద వినుడు. మన కన్నిసదుపాయములకు ననుకూలప్రదేశము కావలయును గావున వినుడు.

కం. కసవుగల దిరవు పసులకు
లసదద్రి నదీమహీజ [illegible] కానలిం [illegible]
పెసగును గాపురములకును
బొసంగును బృందావనంబు బోవ నచ్చోటికిన్.

2 గో:—ముఖ్యముగా మన గోగణంబునకు మేతగావలయును. గావున బృందావనమే మంచిదని తోచుచున్నది.

3 గో:—మన పల్లెకంటె బృందావనమే హాయిగా నుండును. మనము మన పశువులును సుఖముగా బ్రతుకవచ్చును.

జారచోరుల జాడలఁ జాల నిగుడు
శౌరి బాలుగతో నాడు సమయమాయెను.

2 గో :—యశోదమ్మా అతనికృత్యము లమానుషములు.

3 గో :—ఇంత దుండగీడు లోకమున లేడు.

4 గో :—మారందరు వచ్చినపనులు మరచి కృష్ణునిలో నైక్యమగుచున్నారు. ఎన్నాళ్ళీ దుండగపు పనులు సహించగలము మీ కష్టములకేకపోయిన మానుకొందు నేను మాత్రము సహించలేను. ఆ యశోదమ్మతో నొకసారిచెప్పి కొట్టించవలెనని భయమగుచున్నది.

1 గో :—వాని క్రీడల వలపతినిగాని మాకు మాత్రము కష్టముగాలేదు. (ముందుకు చూచి) అదిగో యశోద మనయెడకే వచ్చుచున్నది. అందరము రండు. (కొందరము మరి కొంత కేగుదము.)

(యశోద ప్రవేశించును.)

యశో :—(వారలను చూచి) పడుచులారా! మీరల నేమివచ్చినది ఇంతమందియు నొక్కసారే వచ్చినారు.

4 గో :—తల్లీ! యశోదమ్మా చేసినచ్చట కష్టములు చేయుచును మీకు కష్టములేదా యేమి ఎన్నాళ్ళీ బాధలు సహించగలము.

యశో :—యేమిబాధలు పడుచున్నారేమని రాక్షసుడువచ్చినాడేమి

3 గో :—రాక్షసులు రానక్కరలేదమ్మా మీ కృష్ణునిముందు నిలువజాలకున్నాము. ఇన్ని కొంటెపను లెక్కడను నేర్చినాడమ్మ.

2 గో :—పుట్టుకతోడనె నేర్చినాడు.

1 గో :—ఇక నెక్కడికలునను బోవుటయే మంచిది.

యశో :—పడుచులారా! మీకింత కష్టమేమి వచ్చినది.

4 గో :—కష్టమేమి యని మెల్లిగా నడుగుచున్నావా నీ కుమారుని ముందు నిలువలేకుండా నున్నాము.

3 గో :—మేము చెప్పుమాట లబద్ధములని దలంపకుము వినుము. చిన్న మా పిల్లలు అన్నములో పాలు పొయ్యమని యేడ్చుచుండ నేని కుండ జూచి యెక్కడనుండి వచ్చినాడో గాని,

కం. పడతీ నీ బిడ్డడు మా
కడవలలోనున్న మంచి కాగినపాలా
పడుచులకు పోసి చిక్కన
కడవలఁ బోనడచె నాజ్ఞ కలదో లేదో.
ఈలాగయిన నెంతకాలము బ్రతుకగలము.

2 గో:—యశోదమ్మా నిన్న పగలతో నీ కుమారుడు జూడుచుండ
కం. బాలురకు పాలులేవని
బాలింతలు మొగలుపెట్ట పకపక నగి నీ
బాలు డాలముఁ జేయుచు
నాలకు గ్రేపుల విడచె నంభోజాక్షీ.

4 గో: తల్లీ వినుమీ బాలకృష్ణుడు మా యింటికివచ్చి మేము లేకుం
డజూచి కడవలలోని పాలుత్రాగి మేమువచ్చుట గాంచి గోడ
మూల దాగి మేము వెదకుచుండ పిల్లలాడుచు జూచినంత నాకు
గొట్టుచును పరుగెత్తిపోయినాడమ్మా చూపులకు పిల్లవాడుగాని
చేష్టలు చూడుము మా యింట,
కం. వెన్న దినగ బోడగని మా
పిన్నది యడ్డంబువచ్చిన పిరిదికి దివియక్
జన్నొడిసి పట్టివేసెను
సిన్నికుమారుండు యతడు శీతాంశుముఖీ.

1 గో:—అమ్మా యశోదా!
ఉ. పుట్టినప్పుడు నేమదొంగిల బోయిమాయిలు వచ్చి తా
నుట్టిక్రిందరోలు పీటలు నొక్కత్రోవ విడియెక్కి చే
పెట్టజాలక కుండక్రిందను పెద్దతూటొనరించి ద
పట్టి మీగడలు పాలుచేరలఁబట్టి త్రావె తలోదరీ.
ఇట్టిపనులు నీ కుమారునకు తగునటమ్మా!

యశో:—పడుచులారా! మీ రంద రిట్లాలోచించుకొని వచ్చినట్లున్నది
గాని నా బాలకృష్ణు డెన్నడును యిట్టిపను లాచరించువాడుగాడు
మా యింట వెన్న లేదా, పెరుగు లేదా, పాలు లేవా.

గొ:—మేము చెప్పిన నీ కార్యముగానేయుండును. ఎవ్వరినయిన నడిగి తెలుసుకొనుము నిన్న—

ఆ. వె. నమ్మి నిదురవో నా పట్టినుంచు మూ
లేగతోకతోడ లీలగట్టి
వీధులందుఁ దోలెఁ వెలనీకొమరుండు
రాచబిడ్డడయిన రవ్వమేలె.

ఇట్టి మడుకుపనులు సేయుచుండ నెట్లోర్వగలనమ్మా ఏమయినా యున్నచో నీకు కోపము వచ్చును.

3 గొ:—నిన్న నీ కుమారుడు పరోజినియింటికరిగి ఆమె లేకుండచూచి కడవలో వెన్నయంతయు దిని కొంతెము దాని కోడలిమూతికి రాసి దాని యత్తతో నీ కోడలు వెన్నయంతయు దిన్నదని చెప్పి కొట్టించినాడు. ఇంతటి కొంటెపనులు చేయుచుండ నేమియుగారు గని వెర్రికృష్ణుడని వచించెదవు అదిగాక నీ వింత వినుము.

క. చేబంతి తప్పి పడెనని
ప్రాబల్యముతోడ వచ్చి భవనము సొచ్చెన్
మా బిడ్డ జలకమాడఁగ
మా బిడ్డదు వలువ దెచ్చె నెలతుక తగునే.

య:—(నవ్వుచు) బాల్యచేష్టల కింత కినియుచుంద రే.

2 గొ:—అవునమ్మా ! నీకు నవ్వులాటక్రిందనే యుండును. వినుము.

కం. తెరవ యొకతె సిదురింపగ
నెరిగట్టిన వలువనీడ్చి నేడొక తెలుం
గరిసించె నీ కుమారుఁడు
నెరిచుచు నది పరువనగుట విహితమె సాధ్వీ.

1 గొ:—నిన్నటి చెప్పెదు నీ వింత చిన్నవాని కట్టిగుణము లెట్లువచ్చినవో తెలియదు. ఏ పని జూచినను ఆశ్చర్యముగానే యుండును. చెప్పుటకుగూడ సిగ్గగుచున్నది:

గీ. తరుణి యొకతె పెరుగు దరుచుచు క్రింది వంగి
వెన్నదీయ నోదిగి వెనుక గదిసి
మగువ నీ సుతుండు మగపోడుములు సేయ
సాగినాడు తగ్గబె చక్కఁజేయ.

ఇవ్వన్నియు నబద్ధములే యందువు గాబోలు.

1 గో: అమ్మా! నీ కుమారుడు చెప్పఁడువచ్చునో యని భయపడుచు న్నాయుండుము.

కం. వారింటఁ ...చ్చి కడవల
తోరంబగు నెయ్యి ద్రావి తుది నా కడవల్
పీరంట నీ సుతుండిడ
వారికి వీరికిని దొడ్డవాడయ్యె సతీ.

ఇట్టి పనులు చెప్పదలచుకొన్న వేలకువేలు గలవు.

4 గో:—అమ్మా యశోదమ్మా!

కం. కడు లచ్చిగ...గనేయుఁ
గుడుతురు గట్టుదురుగాక కొడుకుల నగుచున్
బడుగులవాడలపైఁ బడ
విడతురో కోకాంత నెందు విమతేందుముఖీ.

తల్లీ! యింక నిచ్చటనున్నచో మా యిండ్లకడ పాలు పెరుగు ... నిలువనీయడు మమ్ముల తిన్నగా బ్రతుకనీయడు ఒకనాడా ... మరోజులా యీ బాధలు పడియుండుట ఎంతకాల మోర్వ... ఇక నీ గ్రామంబున వీడి యొటకయిన నేగి జీవనంబు గడపవల ... యింతేగాని యిక్కడుండలేము తల్లీ!

యశో:—ఏమే మీ రందరు నిట్లు చెప్పెదరు. మా బాలకృష్ణుడెప్పుడు ను యింటికడనయిన నల్లరిచేసి యెరుగడు ఒక్కమారయినా నన్ను విడచి యిట్టటు బోడు బొరుగిండ్ల కేగుట యెప్పుడును లేక యింత సుకుమారాకారుని మా కృష్ణుని యింతగా రవ్వపెట్టు ...కు న్యాయమా.

ఆ. వె. బాల్య మెరుగడు తనయంత నాడుచుండు
మంచివాని కేల డెగ్గులు మానరమ్మ
రామలారా త్రిలోకాక్షి రామలారా
తల్లులారా గుణవతీను తల్లులార.

(ఇప్పు డొకగొల్లపడుచు తొందరగా ప్రవేశించి) నీ నెన్ని మాటలు చెప్పినను మా వాడిల్లు విడిచిపెట్టడనియే చెప్పుచుందువు గదా చూడు మిపుడే మా పెరుగంతయు త్రాగి కడవలు బ్రద్దలుగొట్టగా నా దెబ్బలుదిని గిల్లుచే నొచ్చి నీకు చూపించవలయునని మీ కృష్ణుని బట్టుకొని గదిలో బెట్టి తాళము వేసి వచ్చితిని రమ్మ చూతువుగాని ఇష్టమగాని నీకు తెలియును.

యశో:—(పెద్దగా నవ్వుచు) చూచితిరా పడుచులార యీమె చెప్పువాక్యముల నెవ్వరు విశ్వసింతురు(యిప్పుడే అన్నము బెట్టి రామునితో యాడుకొమ్మని చెప్పి వచ్చితిని. యింకను వీధిలోనికైన బోలేదు. యింతలోనే యిన్ని మాయమాటలు చెప్పుచున్నది.

3 గో:—చాలు లేవమ్మ నా మాట లబద్ధమందువా రమ్ము చూపెదను.

యశో:—చూడనక్కరలేదు. నీ మాట లబద్ధమని నేను వేరే చెప్పవలెనా! యింటిలో నాడుకొనుచుండగనే యిన్ని కల్పించితివి.

5 గో:—(తనలో) యీమె యిట్లు పలుకుచున్నది (ప్రకా) సరే నా మాటలన్నియు బూటకములో నిజము తెలియగలదు. ఆడు నుచున్నచో నొక్కసారి మీ బాలుని పిలువుము.

యశో:—సరే పిలిచెదను. కృష్ణా! గోపాలకృష్ణా! ఒకసారి ఇటురమ్ము.

కృ:—[గంతులు వేయుచు] ఎందుకే అమ్మా! అన్నయ్యతో ఆడుకొను చుండగా పిలుస్తున్నావు. (వచ్చును)

[గొల్లలందరు ఆశ్చర్యముతో చూతురు]

యశో:—పడుచులారా! మీ యనుమానము తీరెనా.

5 గో:—కృష్ణా! ఇప్పుడు మా యింటివద్ద అల్లరిచేయుచుంటివిగాదా యిక్కడ కిప్పుడే యెట్లు వచ్చితివి?

కృ:— నేనా నేనా చాక్లె ఎవరినో చూచి నన్ననుకొన్నావు గాబోలు. ఈ సంగ్యాయి మను కఱ్ఱదీసి కొడతా. (అందరును నవ్వుదురు.)

య:—(గొల్లవారితో) నిజముగా నే నిప్పుడు కృష్ణుని గదిలో పెట్టి తాళము వయిచి వచ్చితిని. మరల సిక్కడి కెట్లువచ్చినాడో తెలియదు. ఇదంతయు మాయగా గనుపడుచున్నది.

గొల్ల:— గొల్లలు అయినచో మనమందర మటకేగి చూదము రండు. ... కృష్ణునిచర్య లిట్లె యుండును. (నిష్క్రమింతురు.)

యశో:—కృష్ణా! నీవు వారింట్లకరిగి యల్లరి చేయుచుంటివని ప్రతిరో జును గోల పెట్టుచున్నారు. నాతో చెప్పకుండ నెందు కెళ్లుచుంటివి.

కృ:— ... నెళ్ళాను నామీద కోపముచే వారలందరు—

(లోపల) కృష్ణా! కృష్ణా! ఆటకొండము రమ్ము.

కృ:— అదిగో ... వాళ్లు పిలుస్తున్నారు. నేనాటకు పోతా.

య:— ... ! ఏ మద్దిచ్చి మరీపొమ్ము. అటుల్లో జాగ్రత్తసుమా.

(కృష్ణుడు గ ... వేయుచు లోనికి బోవును.)

య:— (లోలో) నా కృష్ణుని చరిత్ర మెప్పుడు చూచినను నాశ్చర్యకరముగానే యుండును. ... ఇంటియందు ... యుండును. ... వీధిలోనికి పోవుజాడ గన్పట్టదు. ఈ గొల్లపడుచుల వాక్యము లబద్ధములని యెంచిన వారిట్టి మాటలు పలుకువారు కారు. ... యాశ్చర్యమేమియు నెరుంగరాకున్నది.

(అం ... గోపబాలుడు కృష్ణుండేడ్చుచుండ నీడ్చికొత్తురు.)

... : ... ! ... నీ కృష్ణు డేలా ... ... న్నాడో.

యశో:— మి తప్పునని చేస్తున్నావురా నాయనా!

కృ:— మేమా లేదే. ఇంకా మీ గడ వీళ్ళకెప్పుడూ నుగానని ... ... నే వదలలే నే నాడుకోవాలి. ఊ ఊ.

య:— ... న్నాడో నే జెప్పనా.

కృ:—(... వారిలోని) చెప్పారంటే అనక నీ పని చెప్తా. (... ...)

బా:— ... దుకుంటూ ఆడుకుంటూ మన్నుదీసుకు తింటున్నాడు.

యశో:—ఆఁ! మన్నే తినడం.

కృ:—అన్నయ్యా అబద్ధం ఆడుతున్నాడు. నే మన్నెందుకు తింటానే.

బల:—అబద్ధం ఆడావంటే అమ్మ నమ్ముతుందా.

యశో:—కృష్ణా! నీ వను తెప్పుడు వచ్చినా యిలాగేయున్నది. ఎప్పుడే కప్పు దేవో కల్లబొల్లిమాటలాడి తప్పించుకొందువు మీ అన్న నీ మీద అబద్ధము చెప్పుటకు కారణమేమి.

కృ:—యిందాక అప్పచ్చి పెట్టానుకానని కోపము.

య:—యెంతగడుసువాడవురా నాయనా నీవలె అన్న యెన్నడూ అబద్ధమాడువాడుగాడు నీ చైదము లెప్పుడూ యింకె విన్న నమ్మగూడదు. అంత తినాలనిన్నంతే యేమయినా పెట్టమని అడగరాదూ యీలాంటిపనులు నీవు చేస్తూ పైగా అన్నయ్య మీదకూడా దోర్లిస్తున్నావు నీకు హెూత్తిగా భయముపోయె.

కం. మన్నేటికి భక్షించెదు
మన్నియమును తెలివిన్ మన్నింపవు నీ
యన్నయు సఖులును జెప్పిరి
రన్నా మన్నేల మరి పదార్థములేదే.


కృ:—అమ్మా నేను తినలేదని యెన్ని చెప్పినను నమ్మవుగదా. వాళ్ళు నా మీద కోపములే నేదియో యొకటి చెప్పుతూంటే అదే నిజమని చెప్పి నన్ను దండించుచుందువు. మన్నుతింటే నోరు మట్టి వాసన వేస్తుందా వెయ్యదా చెప్పు.

యశో.—మట్టివాసన పోవునా.

గో:—వాసనపోయిందేమో చప్పరించి చప్పరించి మింగేశాడు.

కృ:—అయితే చూడు. (అని నోరు జూపును)

శా. అమ్మా మన్నుదినంగ నే శిశువునో యాకొంటినో వెఱ్ఱినో
నమ్మంజూడకు వీరిమాటలు మరి న్ననీన్నవుగొట్టంగ వీ
రిమార్గంబు ఘటించి చెప్పెదరు కాదేనిం మదీయాస్య గం
ధమ్మాఘ్రాణము సేసినాపచనము లద్దైన దండింపవే.



యశో:—(చూచి తనలో) ఆహా! ఏమది వీని నోటియందు సమస్తభువనములును గోచరంబగుచున్నవి. అదిగో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. అదిగో సప్తమహాఋషులు, అవిగో పర్వతములు, ఇవిగో నదులు, ఇవి యవి యననేల సమస్తప్రపంచంబులు నీ నోటియందే ఇమిడియున్నవి నమ్మజాల నమ్మజాల.

మ. కలయో వైష్ణవమాయయో యితరసంకల్పార్థమో సత్యమో తలపన్నేరక యున్నదాననో యశోదాదేవిని గానో పరస్థలమో బాలకుఁడెంత యీతని ముఖస్థంబై యజాండంబు ప్రబలంబై యుండుట కేమి హేతువో మహాశ్చర్యంబు చింతింపగన్

ఆహా! ఇంతకు నా బాలుడని యెంచుచుంటినిగాని యితడు నిత్యముగా బాలుడుగాడు బాలుడయిన నెట్లీతని నోట విశ్వంబంత యిమిడియుండును. నిశ్చయముగా నితడు మహావిష్ణువుగా నే[illegible]. నా పూర్వపుణ్యలేశంబున నాకు దర్శనమిచ్చెను

గీ. ఏ మహాత్మువలన నీ విశ్వరూపంబు
గానబడిన బుద్ధి కంపమొందె
నా మహాత్ము విష్ణు నఖిలలోకానాదు
నార్తులెల్ల బాయ నాశ్రయింతు.

సీ. శంపాలతికతోడి జలదంబుకయివడి
మెరుగుబోల్లియతోడి మేనివాని
[illegible]కలాన్న కబళవేత్రవిషాణ
వేణుచిహ్నంబుల వెలయువాని
గుంజావినిర్మిత కుండలంబులవాని
శిఖిపింఛవేష్టిత శిరమువాని
వనపుష్పమాలికా వ్రాతగంధమువాని
నలినకోమల చరణములవాని

గీ. గరుణ గడనుకొనిన గడకంటివాని గో
పాల బాలభంగిఁ బరగువాని

నగుమొగంబువాని ననుగన్న తండ్రిని
నిను భజింతు మ్రొక్కి నీరజాక్ష.

దేవాదిదేవా! లోకరక్షకా! నీవైన నను [illegible] శక్యమగునా.

ఆ. వె. ఆత్మవలనగలిగె యనాగు దేహాదులు
ఆత్మయంటె వేరు లవియటంచు
దలచువాడు మూఢతముండు గావున
విశ్వమెల్లనిన వేరు లేదు.

కృ :—(తనలో) ఓహో! ఈమె నా విశ్వరూపప్రదర్శనముచే భ్రమజెంది మునే మరచి యున్నది. ఇట్లుంచిన ముందుగలుగబోవు కృత్యములకాటంకము గలుగును. కావున నీమెను వైష్ణవమాయా మోహితురాలంజేసి యెప్పటియట్లు యుంచెదను. (అని వైష్ణవమాయను ప్రయోగించును.)

యశో :—నాయనా కృష్ణా! ఏమనకుము. నీవు మన్ను[illegible]

బాలు :—కృష్ణా! ఆడుకోను [illegible] వస్తావా?

కృ :—నేను రాను. నిన్నేమి లాంటివే చెప్తూవుంటాగా అమ్మతో.

రా :—గోపాలా! పోదంరా తరువాత వాడే వస్తాడు (ఇరువురు పోదురు)

యశో :—(కృష్ణు నెత్తుకొని) నాయనా నీవు వెళ్ళనవద్దు నీకు వెన్న పెట్టెద నిచట కూర్చుండుము (కూర్చుండబెట్టి చల్లదరచాట [illegible] నయించును. వెనుకకుజూచి) కృష్ణా! జాగ్రత్తగా కూర్చునియుండుము. పాలు పొంగిపోవుచున్నవి దింపివచ్చెదను (అని పోవును.)

కృ :—(రాయిదీసికొని కుండను బ్రద్దలగొట్టి) ఇదేసమయము మాఅమ్మ వచ్చులోపల నీ వెన్న దినియెదగాక [తినుట నభినయించును] అదిగో మా అమ్మ వచ్చుచున్నది. యిది జూచిన నో గొట్టును. (యింకొక దెసకు పోవును)

యశో :—(ప్రవేశించి) బ్రద్దలయినకడవజూచి యీ కడవ బ్రద్దలుగొట్టి వెన్నదిని చేవచ్చి ఏమందునోయని పారిపోయినాడుగాబోలు యెటకేగెనో వెతకెదగాక (యింకొక తట్టుకు బోవును)

కృ :—(ప్రవేశించి) అదిగో ఆ ఉట్టిమీఁద వెన్న యందుకొనవలయును. (ఒక రోలు కఱ్ఱ దొర్లించుకొనివచ్చి దానిపై నెక్కి వెన్న తీయుచుండును.

య :- (ప్రవేశించి చూచి) ఉట్టిమీఁద వెన్న యందుకొనుచున్నాఁడు ఏమి వీని సాహసము ఎన్నఁడును తనకు దగనిపనియే చేయుచుండును.

సీ. బాలుఁడీతఁడని భావింతునంటినా
యేపెద్దలును నేర రీక్రమంబు
వెరపెరుంగుటకునై వెరపింతునందునా
కలిఁ లేకొక్కఁడుగాని లేఁడు
కొరపుతో నా బుద్ధి విసిగింతునందునా
తాను దానై బుద్ధి దప్పకుండు
నొండెరుంగక యింట నుండెడినందునా
చొచ్చి చూడని దొకచోటు లేదు

ఆ. వె. తన్ను నెవ్వరైన దలపోయఁ బాలుఁడు
నోజలేదు ఇతి యొకటెరుంగఁ
డెలమి నూరకుండ డెకసక్కెములనాడు
పట్టి శాస్తిచేయు భంగి యెట్లు.

(ఆలోచించుట నభినయించి) ఎల్లప్పుడు నిట్లే ముద్దుగా పెంచుచున్నచో అంతకంతకు ననేక తుంటరితనమును గలుగును. ఎల్లనాఁడును కొంచెము భయము గలుగునట్లు దండన చేయుంచుట మంచిది దానివలన ముందు బాగుపడుదుగు. అని కఱ్ఱ తాటించుచు ఏమిరా నీకెన్నిమార్లు చెప్పినను భయములేదా ఆగుమాగుము నీకే దెబ్బలతోగాని బుద్ధిరాదు. (దగ్గర కరుగును)

కృ :—(చూచి) అదిగో కొట్టుటకు వచ్చుచున్నది. (రోలుదిగి పోవును.)

య :—(వెంట బరుగెత్తును. ఇరువురు లోనికి పోవుదురు)

కృ :—(మరల ప్రవేశించి) మా యమ్మ యిక్కడెక్కడా లేదుగదా. (యిటునటు జూచి) నా పరుగు పట్టుకోలేకపోయింది.

(తెరలో) ఆగు మాగుము. యెచ్చటకు పరుగెత్తెదవు.

కృ :—అదిగో యిలాగే వస్తూంది. ఈ స్తంభము చాటున దాగెద.

యశో :—వచ్చి ఏడీ యిప్పుడిచటనున్నాడే ఇంతలో నెచ్చటకుపోయి నావురా నీకు బొత్తిగా భయములేదు (వెదకుట నభినయించును(

కృ :—ఇదిగో ఈ ప్రక్కకే వస్తుంది చూస్తుందేమో.

యశో :—(స్తంభముదగ్గరకేగి యిటునటు చూచును) ఔరా యింకె క్కడికి పోగలవు. (పట్టుకొనబోవును)

[స్తంభముచుట్టు నొకరినొకరు తిరుగుదురు.]

యశో :—(కృష్ణుని పట్టుకొని) అమ్మయ్యా యెంతతంటాలు పెట్టినా వురా ఏమిచేసెదనో చూడు (లాగును.)

కృ .—(యిలగిలబడుచు) అమ్మా అమ్మా వదలిపెట్టు యింకెప్పుడూ యీలాటిపని చేయనే (కన్నులు నులుముకొనుచు) ఊ ఊ నే రాను యీవాళ కూగుకో యింకెప్పుడూ చెయ్యను (ఏడ్చును)

యశో :—(తనలో) ఈ కుమారుని కొట్టుటకు చేతులెట్లువచ్చును. (ప్రకా) నీ కల్ల బొల్లి యేడ్పులకేమిలే. యిదిగో యిటు చూడు.

కం. వీరెవ్వరు శ్రీకృష్ణులు
గాదా యెన్నడును వెన్న గానరటకదా
చోరత్వం బించుకయును
నేరరట ధరిత్రి నిట్టి నియమములు గలరే.

అమ్మా నీవు చులకనగా దొరికితివా ఇటువంటి యల్లరిపనులన్ని యుజేయుచుండ నే నేమి పాపమెఱుగనని చెప్పుచుందువా అబ్బా నీ పని తెలుగననుకుంటివా.

కం. ఎక్కడనయినను దిరిగెక్కి
వొక్కెడెడం గుణము గలిగియుండవు నియమం
బెక్కడిది నీకు మరచిక
జక్కగ బోయెదవు పెక్కుమాటలం బుత్రా.

నిన్నూరకే విడిచిపెట్టిన మంచివాడవుగావు.

కృ :—అమ్మా ఈ రోల యీ పిల్లచె స్తే పట్టుకుని కొట్టవే యింకె వ్వడూ అల్లరిచేయనే వదలిపెట్టవే అన్నయ్యతో ఆడుకుంటా.

య :—అబ్బా నిన్ను మాత్రము వదలిపెట్టను. వదలిపెట్టానంటే చేసిన వన్ని అల్లరిపనులే నిన్ను నమ్మగూడదు. ఈ రోటికి గట్టివెచె దను. నే వెన్నగాచి వచ్చినదాక నుండుము. అప్పుడు విప్పెదను.

కృ :—నాకొద్దే అమ్మా నా కొద్దే. (అని యేడ్చును.)

య :—(రోటను గట్టిపోవును.)

కృ :—(రోలీడ్చుకొనుచు రెండు వృక్షములమధ్యను ప్రవేశించును. కృష్ణుడు ముందునకుబోగా రోలడ్డము పడును. ఊంకించి ముందు నకు లాగును. వృక్షములు రెండును నేలగూలును. లోపలనుండి యిరువురు సిద్ధులు వత్తురు.)

సి :—(కృష్ణునకు నమస్కరించి) దేవా! నీవు శ్రీమన్నారాయణుం డవుగాని, బాలుండవుగావు.

సీ. ఎల్లభూతంబుల క్రిందియూ హరికృతి
ప్రాణంబులకు నధిపతివి నీవ
ప్రకృతియు ప్రకృతిసంభవ మహత్తునకును
వెలయునన్నిటికిని విభుడవీవ
ప్రాకృతిగుణవికారములం బొందక పూర్వ
సిద్ధుడనగు నిన్నుం జింతసేయ
గుణహితండోపునే గుణహీన నీయంద
కలగుణంబుల నీవ కప్పబడుదు

గీ. మొదట నెవ్వని యవతారములు శరీరు
లందు సరిదొడ్డలేని వీర్యములం దనువు

లవతరి జన్మించి వారల యందుజిక్క-
నట్టి పరమేశ ప్రముక్తుడవయ్యా నీకు.

మాధవా! నీ మహిమ తెలియంగ నెవ్వరికిని గాం సమస్త భువనములు రక్షింప జనించితివి కాదే మున్ను మేము నారదుని శాపమున నీ మద్దివృక్షములుగా జనించితిమి. మేము కుబేర తనయులము నలకూబర మణిగ్రీవులము.

కృ: (ఆదరముతో నలకూబర మణిగ్రీవులారా!

కం. కారుణ్య మానసుండగు
నారదు వచనమునఁ జేసి నను బొడగనుటన్
మీరు ప్రభువులరై తిరి
చేరెన్నామీద దలపు సిద్ధము మీంకున్.

నల-మణి:— దేవా! అపన్నరక్షకా!

ఉ. శ్రీరమణీమణీహృదయసీమవిలోల భవతథామృతా
లోలన భక్తిపాల సురలోక విరోధి మదాంతశీల గో
పాల సువర్ణచేల మునిపంక్తి మనోవనజాతలోల త్వా
పాల సురారికాల నిజభక్త విచారణశీల మాధవా.

మాకు సెలవు దయచేయుము.

కృ:— మీ సెలవులకు మీ రేగుడు. (నా గిరుపునగును పోవుదురు.)

[కొందరు గొల్లలు ప్రవేశించుచున్నారు.]

1 గో:— గుండెలు చేతిలోని బట్టుకొని అయ్యబాబోయి మోకాడో పిడుగడిందరోయ్ (ఒకొకనిమీద బడును.)

2 గో:— అవునోయి కొండనిగి బడిపోయినట్లు అయింతరో ఒరే పూస మీద బడదుగదా (ఒకొకరిని కౌగలించును.)

3 గో:— ఒరేయ్ నాకు పెటుకొస్తుంది (పైకి చూచి) పడుతూంది పడు తూందిరో బాబో (వాండ్ర మీద పడును. ఒకనిమీద నొకడు పడుతు లేచుచు గోలచేయుచు గంతులు వేయుదురు.)

4 గో:— ఒరే నేందిరా అల్లర పిడుగయితే వర్షం లేకుండా ఏలాపడ్డదిరా

1 గొ :—యింకా నా గుండె తెలాకొట్టుకుంటున్నాదో (సూడు [illegible]
కొకసికి జూపును) చూడవేంరా చూడు.

4 గొ :—యేడిసినట్టే వుంది. యీ మొదవబుద్ధియం. సాలు సాలు అదిగో గోపిగా జేదో సెపుతున్నా డినండి.

2 గొ :—యేంది బాబూ సెప్పు (వానిమీదబడును.)

గో :—నీ ఘుండా మొయ్యా నామీద పడ ఆనేందిరా అయితే మీరా యిట్టంవొచ్చినట్టేడవండి నే సెప్పను పొండి.

3 గొ :—సెప్పరా గోపిగా యీ పట్టు నీమీదెనడద్దా యేసుకుంటా నే

గో :- అదిగో సూడండి ఆ కుట్టయ్య జేసినాడిదంతా రోలాకటి న[illegible] కేసుకొని ఆ రెండు సెట్లగీ మద్దిని [illegible] ఏమని చెప్పనురా బాబూ [illegible] అని ముందు [illegible]యించాడురా ఆపళంగా రెండు చెట్లూ [illegible] జెల్లి [illegible] చెట్టుకాడనుంచి తొంగిచూస్తున్నాను [illegible] పానాలప్పుడే పోనాయనుకున్నా.

4 గొ :—ఏదీ కుట్టయ్యేడి ఆ సెట్లకిందో కెపోనాడేమో లెగదీద్దాం [illegible]


కృ :- నే నీపాటికింటికి బోయెదగాక వీరలకు గానరాకుండ బోయెద.


1 2 3 గొ :—ఏడిరా యెక్కడున్నాడ్రా సూ సెట్టు సూ సెట్టు (ముందుకుబోయి) యేంరా గోపిగా యెక్కడ్రా.


గో :- యిప్పుడిక్కడనున్నాడే యింతలో నెక్కడికి బోనాడు నాకూ గనుపట్టం లే యింతలో యెక్కడికి బోనా[illegible].

1 గొ :- [illegible]న్ని అబద్ధాలు గలిపించి సెప్పాపుగా. ఒరే వీడి యీ అబద్ధాలన్నీ సెప్పాడు అంతా వుట్టిదేన్రా తన్నండి మూడచ్చొ[illegible] అబద్దాలెప్పుడు సెప్పకుండా ([illegible] నేయుదురు. వాడు తప్పించుకొనుచు పారిపోవును. వాని వెం[illegible]బడుచు అందరును పరుగెత్తుదురు.)

[తెర పడును.]







కృష్ణలీల

చతుర్థాంకము

రంగము—బృందావనములో నొకభాగము.

[కృష్ణుడు గోపాలురితో ప్రవేశించుడు.]

1 గో :—కిట్టయ్యా కిట్టయ్యా, మన గొల్లపల్లెకంటె యిక్కడ మా బాగావుందిసుమా.

2 గో :— మిత్రులారా మన కిక్కడ ఆడుకొనుటకు కావలసినన్ని చోట్లున్నవి. చెడుగుడు కోతికొమ్మచ్చి అన్ని ఆడుకోవచ్చును.

3 గో :—అవును కిట్టయ్యా మా బలేగావుంది,

4 గో :—మన పెద్దోళ్ళిందుకోసమే యిక్కడి కొచ్చారు.

కృ :—మిత్రులారా! మీ రందరును చల్దికావిళ్ళు తెచ్చుకున్నారా.

గొల్లలు :—కిట్టయ్యా అందరం తెచ్చుకున్నాము.

కృ :— మధ్యాహ్నమయినది. దూడలు చాలాదూరము పోయినవి. మళ్ళించుకొని రండు చల్దియన్నములు దినవచ్చును.

గో :—అవును బేగి ఆకలిగూడ అవుతూంది కిట్టయ్యోయ్ అడగో మీ అన్నయ్యగూడ చద్దికావి దేసుకొచ్చాడు. మీ అన్నయ్యకు నీ మీద యెంత పేమనుకున్నావు.

[బలరాముడు కావడితో ప్రవేశించును.]

కృ :—అన్నయ్యా! నీ వీనాడు రావేమో అనుకొన్నాను.

బల :—తమ్ముడా! నిన్ను విడచియుండగలనా.

కృ :—అన్నయ్య అటుచూడు ఆ దూడ మంచిబాగావున్నది.

బల :—కృష్ణా ! అది నిజమగు క్రేపుగాదు అదేదో రాక్షసమాయగును.

కృ :—సరే చూతునుగాక. క్రేపువగ్గరగాజని ఓహో వత్సా సురులు వారా తమరు మీకిదే బహుమానములు గొనుడు అని పలికి వెనుకటిరెండుపాదములును బట్టుకొని గిరగిరత్రిప్పి అక్కడినృక్షమునకై చి కొట్టును. రాక్షసుడు ఘోరముగాబడి చచ్చును.

1 గో :—అయ్యబాబోయి అది నిజంగా దూడే అనుకున్నాం యెలాగ గనిపెట్టాడో కిట్టయ్యా మా మంచిపని సేశావు.

2 గో :—దీని తస్సాదియ్యా ఎందరు పరిచిందిరా బొంయిమంది కుట్ట య్యలేకమోతే మనపని యేమగును.

3 గో :—ఈ పాటికి దాని కుడితొక్కలో కొట్టుకుంటూయుందువు.

2 గో :—నీవుమాత్రం మిగుల్దాం అనుకున్నావుగావాల అందరిం బరసెట్టకుండా మానకపోవును.

బల :—కృష్ణా ! యీ కాసారమున నించుక నీరంబులు త్రావి పత్తము రమ్ము. అందరును ముందుకుజరిగి నీరు త్రాగుట నభినయింతురు

బల :—తమ్ముడా ! కృష్ణా ! చూచితివా ఆ చెట్టుక్రింద దపముచేయు చున్న కొంగ ఇంత పెద్దదిగా నున్నదేమి

1 గో :—ఎక్కడయినా ఎప్పుడయిన యింతసోద్దెం కొంగని సూశానా యెంత మెడుందిరా బాబూ.

2 గో :—దీనిదుంపదెగా దాని ముక్కెంత పొడుగ్గావుందోసూ్రా.

కృ :—అన్నా ! యిది నిజమయిన కొంగగాదు దీని మాయతనము నిష్క వెరుకపరచెదను చూచుచుండుడు. (అని ముందునకు నడచి. ఓహో స్వామివారు ధ్యానముచేయుచున్నారు గాబోలు శిష్యుడను నన్నొకసారి వీక్షించవుడుడు. నే నెవ్వడినో యెరుంగుదురా నేనాలకాపరిని కృష్ణుడను అని దగ్గరగా నరుగును (కొంగ కృష్ణుని గుటుక్కున మ్రింగవయుచును.)

బల :—ఏమీ ! ఈ రాక్షసుని క్రౌర్యము. కృష్ణుని మ్రింగివయిచినాడు

1 గో :—రామయ్యోయ్ కిట్టయ్యోడి కిట్టయ్యోడి.

1 గో :— ఈ పాముగొంగ యెక్కడనుంచి ప్రవేశించినది నాయనా.

బల :— గోపకులారా! భయములేదు నాతమ్ముని నేను తీసుకొనివచ్చెదనుండు (బలభద్రుడు కాళింగునిలో గొంగ నెత్తిపై గొట్టగా గొంగ కృష్ణుని గ్రక్కున కక్కిపోనిచ్చి చంపబోవ కృష్ణుడు గొంతుగాబట్టి చీల్చి పారవేయును)

[గోపాలకులు పరుగెత్తుకొనివచ్చి కృష్ణుని కౌగలించుకొని] అమ్మయ్యా ఇప్పటికి బ్రతికాం కట్టయ్యా నిజంగా ఆ గొంగ మింగేసిందనుకొన్నాం.

కృ :— గోపాలకులారా చూడుడు మన క్రేపులు చాలదూరముపోయి యున్నవి వేగ మళ్ళించుకొని రండు.

గోపాలకులందరు అలాగవస్తాం (అని కర్రలుదీసుకొని ఆవులు పోవుదురు)

(అఘాసురుడు ప్రవేశించి తనలో) నాయన్నయగు బకాసురుని చంపినవాడీకృష్ణుండగుట వీని నెట్లయిన సాదముట్టింపవలయును. అదిగాక కంసమహారాజుగారును యీ కృష్ణుని నెట్లయిన జంపవలయునని యాజ్ఞాపించియున్నారు అదిగో గోపాలకులందరును గోసంఘమును దోలుకొని వచ్చుచున్నారు గావున నేను వీరల మార్గంబున కడ్డమై సర్పాకృతిని ధరించియుండెద అనంతరము కృష్ణుడు రాకమానడు వచ్చినవానిని గ్రక్కున మ్రింగి నా యన్నను జంపినపగ దీర్చుకొనియెదగాక (అని పోవును) తెరలో చూడండిరా చూడండిరా యిదేమోరి.

మ. ఒకవన్యాజగదేంద్ర నల్లదే గిరీంద్రోత్సేధమై దానవా
వకకీలాపరుష ప్రచండతర నిశ్వాసంబులన్ ఘోరవ
హ్నికరాళాతతజిహ్వతో గడ మనలన్ హింసింప వీక్షించుచున్
వికటంబై పడిసాగియున్నది పురోభాగం గనుంగొంటిరే.

(మరల తెరలో)

మన కృష్ణుండుండగా మనల నీ పామేం చేస్తుందిరా రండోరి తలలో దెబ్బ వేయండిరా చస్తుంది కొట్టండి పొడవండి.

కృ—(కలవరించి తనలో) అహా యెంతవిపత్తు సంభవించినది

ఉ. అర్భకు లెల్ల పాము దివి [illegible] లోగ రక్కసా
నిర్భయు లై యెదుర్కొనిరి నే నగలనంచు విమూఢులౌచు నా
విర్భవదాగ్రహాత్మ్యమున [illegible] లందము [illegible]తో
దుర్భరఘోరత్వమున [illegible] దరున్.

అక్కటక్కటా యేమియు నెరుంగని యీ బాలురు [illegible]
ఘోరరాక్షసునివాత బడి [illegible]
కేగుట యెట్లు [illegible] కేగిన [illegible]-

చ. పడుచులు లేగలుం గ[illegible] [illegible] తో [illegible]కృష్ణ [illegible]
కొడుకుల జేల రానిచు [illegible]
లొ[illegible] నేడు [illegible]
[illegible] నేల [illegible] సేయగదయ్య [illegible].

(మరల తెరలో) ఓకృష్ణయ్యోయ్ ఓకృష్ణయ్యోయ్

కృ:—అహా యెట్లు [illegible] నేనింటికేగను(లోనికిబోవును)

బల:—అదిగో మాకృష్ణుడు గూడ బోవుచున్నాడు ఇదిగో [illegible]
[illegible]
[illegible] (
[illegible]) [illegible].
అదిగో కృష్ణు[illegible] వచ్చుచున్నాడు

కృ:—(ప్రవేశించి) [illegible]

బల:— అట్లయినా కృష్ణా [illegible]!

కృ:—అన్నను[illegible] (గోపాలకులవంక [illegible])

శా॥ ఎండం [illegible] కేలా [illegible]
రండో బాలకులార [illegible]
దండ[illegible]గలు నీరుద్రావి [illegible]
దండంబై విహరించు[illegible].

1 గో:—[గోపాలకులు ప్రవేశించి] కృష్ణయ్య నీవ్వు[illegible] [illegible]
[illegible]

ఇప్పండి కావిళ్ళిప్పండిరా ఒరే బసవన్నా నాకూడు గిన్నియి లాగవచ్చేరా.

2 గో:— నిన్నట్టికూరాకురా నిరాశయ్యేసి. అడిపోగవు వోదులుతాడు

1 గో:— ఒరే నిరాకుశాపంటె మామునలమ్మ నిన్నానన్నాగూడా సంకేత్తుంది.

బల:— ఒరేగోరా నిగిన్ని తానుకో వదిలి మెులితుండా [బెదరించును]

1 గో:— అమ్మయ్యా అలాంటిపని సెయ్యబోక నేనొత్తుంరా నుండు.
[పరుగెత్తి వెళ్ళి తెచ్చుకొనును]

3 గో:— నాకేపాగిరు మాబాగా సదిర్చావురా,

4 గో:— వకకోకాలు మాని కృష్ణుదికంటిరా అడుకుందాము. (అందరును గిన్నెలు ముద్దుపెట్టుకొని) కట్టయ్యా కూళ్లు దిని యేపుయినా ఆడుకుందామా.

కృ:— అలాగే ఆడుకోవచ్చును [రాముని వంకదిరిగి] అన్నా! మనము కొంచెము తిందము రమ్మ (కృష్ణ బలరాములు తినుటనభినయింతురు.

1 గో:— ఒరేసూరన్నా మావాళ్ళియ్యాల ఊరగాయ యెయ్యటంమరచి పోయినట్టున్నారు. నీదగ్గరుందే కాత్తెసాయియ్యాలు.

సూ:— అయ్యబాబో నాకేవాలదు యింకో రెండు ముక్కలున్నా యేమి చెయ్యగలను. (అని గిన్నెతీయును.)

2 గో:— మనలోమనం చద్దుపోతే యెలాగరా అట్టకూడు యెలా తింటాడు? యెవళ్లదగ్గరేనా వుంటే కాస్తెట్టండిరా.

3 గో:— అందరిదగ్గరా ఒక్కొక్క ముక్కేవుందిరా రెండుముక్కలుంటె ఒకటి పెట్టొచ్చుగాని ఒకటేవుంటే యెవడిస్తాడా?

బ:— ఒరేయి సూడండిరా సూరన్నదగ్గర రెండుముక్కలున్నాయిరా.

4 గో:— మనమాట్లని అన్నంలో కప్పెడుతుండాడు సూడండిరా.

2 గో:— ఉంటే ఒక ముక్కెట్టరా.

సూ:— నాన్న చంపుకుంటున్నట్లు లేవురా ఊరగాయముక్కకే అబద్ధం ఆడతావురా ఒట్టు.

4 గొ:—నేనిస్పుడు చూపెడతాను రండిరా.

(సూరన్నచుట్టు అందరుజేరి యెతకండిరాంయెతకండి అందురు)

సూ:—నాగిన్ని ముట్టుకున్నారంటే సూసుకోండి చేవని కొపుతూంటే ఇనమట్టంటే.

2 గొ:—అయినా యేం సేత్తాడో సూద్దాం నాక్కొప్పి గిన్నెట్టుకోరా.

బ:—సూరన్నా ఆసికోముక్కంటే పెట్టగూడదంటారా?

సూ:—మాఅవకాయవంటి మంచావకాయ యెక్కడా సేస యియ్యదు దిన్నాడంటే రోజు దెమ్మంటాడు.

బ:—ఈయూరాలకి ఆకాటిలో దాచినముక్కెట్టరా (అని నెన్నెపట్టుకొనును)

సూ:—నాగిన్నె నిన్నెవ్వడు ముట్టుకోమన్నాడు (గెంటును)

బ:—నీకూడేం బట్టుకోని పోయినానా యేంటేవి (మరలగెంటును)

సూ:—నాగిన్నందుకోని నీ నన్నె గెంటుతావురా (కోపము పైబడవేయును)

బ:—యెంతదెబ్బగొట్టేరామూ తిరిగి బోర్లి చూడు (అని కలియబడును) ఇరువురు మల్లయుద్ధము సేయుదురు.

2 గొ:—ఓరే ఇదే సమయంరా.

3 గొ:—ఇదిగోరా అన్నంటి పెట్టెడు తీసియిచ్చును.

2 గొ:—ఈరెండోముక్క యీలాగొదిలితే సగం గాని రేపు చూద్దాం

3 గొ:—మరి ఆసికో.

2 గొ:—ఆమాట సూసుకుందాం తెమ్మా అసికోలికోని పచ్చడి అప్పుడు రోజు మాభాగా వుంది ... సేతాతామని మాట్టాడుకున్నారు.

3 గొ—నా ప్రామెట్టం బోయింది.

4 గొ—ఆళ్ళిల్లా దెబ్బలాడుతూంటే యిడిపించరేంరా.

(అందరు లేచి వారలను విడిపింతురు)

సూ:—నన్నెట్టుకోకండి ఇడిసిపెట్టండి ముక్కమీద గుద్దితాగా యీడిమూండా మొయ్యా.

బ:- అనేటిసి పెట్టమంటే యిసవదేంరా యింకోమాటు కావాలిగాం
కూసు రాసేయండేరా.

సూ:— కొంపసగాని లే యి ఉటికాడి కెల్లాల నీకసిసెప్తా

బ:— యిక్కడింత సెప్పావు యికసెపతావు జాగ్రత్త నామీదకొచ్చా
వంటే మసి లేసగ [illegible].

సూ:— తెందుగానిలే మా అన్నతో సెప్పాసం కీపసరి

2 గో:— ఊరుకోండిరా కన్నెపిదిగోంది.

బ:— నాగిన్నెదిరా!

4 గో:— యిదిగో అనియిచ్చును.

బ:— (గిన్నెచూచుకొని) నాపచ్చ జేసిరా మొసడా తీసినోడు సెప్పండి

2 గో:— అదానాయమక్క- నీవచ్చేది గూడా దెబ్బలాడుకుని పారి
పోయినాయిరా ఎత్తికొండి.

సూ:— నాకెందానకాయమక్కలూ దొర్కేసినాను.

బ:— అలాగాపలపిండే.

సూ:— నీకూ అంతే లే.

1 గో:— మీరిద్దరూ దెబ్బలాడుతూంటే మొసడి కీసుకతిన్నాను
గావాలి.

బ: అందరిగిన్నెలూ చూచి ఇదిగో (పనుకకు గెంటి యీడ్చుతీసుకు
దినాడు నీబాబుగారు పనుకున్నావా యేం.

3 గో —అదాయకాయమక్క- అమ్మ[illegible]నికి నీబాబుగారి పనుకు
[illegible]
ఎంతో మాటపక్కడు కుంకదిబ్బాక సమాచారం చెపతానేలు

సూ అవనా [illegible] యుండి

బ:— నాపచ్చ [illegible]

4 గో:— సూసారా [illegible].

2 గో:— యీకంపు పోదిక పెగ్గం [illegible] యేసుకోండి (అందరూ
తలయొకదెబ్బ బసవన్నను గొట్టుదురు)

సూ:— గంతులేయుచు నన్నుగొట్టినందుకు బాగయింది ఇంతేఉడిసిచ్చు

౭:—కిట్టయ్యోయ్ ఈళ్ళు బాదేత్తున్నారు చూసేవా.

కృ:—వాళ్ళని వదలిపెట్టండి [వదలివేయుడు]

కృ:—ఒరే పన్నా యెందుకు కొట్టినారు నిన్ను.

బ:—అడవిలో గానవత్తాయు ముంతొక్క లంద అడిగితే మావె కెయ్యమని అడి
గిత్తే కొట్టినారు అపుడుగా నా వచ్చి ఓరకోసి రొమ్పెనాను.

4 గో:—అడి గిత్తక్కొంని అడిని కొట్టావా లేదా.

కృ:—కొట్టదలిచా యట్లయినా గూడా తినండి నే కాదన్నాను నాస్తాను
(...చెప్పును) (అన్నారు యిద్దరును గోపాలకులు)

కృ:—గోపాలకులారా!

మ. వినుఁడో బాలకులార కేళ్ళు అటవీ వీథిన్ వాహనము ...
జనకుడెక్కెను గోవుల ... నరసతో త్సాహంబులతో ...
రెండో కొండ మన్యములో క్రూరజంతువులచే నేమౌనో బాలకుడని
... చెప్పన్ ... చల్లి కొరత లారయక విచారింపగన్.

(...అంతా అడవిలోకి పోవుదురు) [వైరగనుడు]

రంగము—(యశోద విచారముతో నుండును)

య:—ఎక్కడా యింత దినమున నేనెన్నో నాకుమారుని వరించోకనాయ
యత్నమె యున్నది విచారమునకు హేతువు గానరాదు. ఉదయ
మున నే గోపాలురతో గలసి యడవి కేగిన గోపాలుండింతవరకు
రాలేదు ఎన్నడును నింతయాలస్యము చేయువాడు గాడు
ఏమి కీడు మూడినదో గదా హా దైవమా నా ముద్దుకుఱ్ఱను
జూపి రక్షింపుము కటా అన్నియు దుర్నిమిత్తములే గానవచ్చు
చున్నవి ఏమి కానున్నదో గదా అదిగో గోపకుమారు లిరువు
రింతకే పరుగెత్తివచ్చుచున్నారు వారిని గనుగొనియెద గోపా
లకు లిరువురు ఏడ్చుచు పరుగెత్తుకొని వచ్చి నిలుతురు.

(వారలనుజూచి) గోపాలులారా యింత యాయాసముగా వచ్చితిరేమి?

గో—ఏడ్చుచు నూరకుందురు.

య—ఏమరా ఏడ్చుచున్నారు కారణమేమి మాకృష్ణుడేడీ

2 గో:—యశోదమ్మా (యని గట్టిగా నేడ్చును)

య:—(కన్నీళ్ళతో) మాకృష్ణుని కేమి కష్టము గల్గింది. చెప్పండాయనా

2 గో:—(కన్నీళ్లు తుడుచుకొని) అమ్మా నేమని చెప్పగలము మేము తొలిఅన్నము తిని యమునానది కొడ్డున ఆడుకుంటున్నాం ఆడు కుంటూ ఆడుకుంటూ వుండగా మాకందరికి దాహం అయింది ఆవేశంగా ఆనది నొడ్డు కెళ్ళి నీళ్లు దాగేశాం అక్కడనుంచి మేము ఏ క్కడెలియకుండా పడిపోయినాం కృష్ణమూర్తయ్య యేంచేసాడో మమ్మల్నందరిని బతికించాడు.

యశో:—(ఆతురతతో) తరువాత నేమిజరిగినది.

2 గో:—ఏం జరిగిందా కృష్ణయ్య యీపాటి, కొంటె చేష్టలు పోవాం రమ్మ న్నా వినా మానలేదా యెంటి యీమడుగులో పామున్నది దానిని లేవగొట్టి కొట్టానని చెప్పాడు మేమందరము వద్దు మొర్రోమని కృష్ణయ్యా యని యెన్ని చెప్తూన్నా మాట్ల వినుపించుకోకుండా.

మ. కటిచేలంబు బిగించి పింఛమును జక్కంగా ఘటించి దో
స్తటనాస్ఫాలన మాచరించి చరణ ద్వంద్వంబు గీలించి
తత్కుటశాఖాగ్రముమీనుండి యుదిరెన్ గోపాలసింహంబు ది
క్తటముల్ఘూర్ణిల్లియహ్రదంబులో గుభగుభ ధ్వానంబునానంబుగన్.

య:—ఆహా కుమారా యెంతపని చేసితివి. తరువాత నేమిజరిగినది.

1 గో:—కొంతసేపటికాకా మరల నేమీ లేదు. అప్పుడు పెద్దపాము బుసకొట్టి బయలికొచ్చి

శా. బాలుం డొక్కడు పిడుగావమడుగులో శాంతరోచ్ఛలత్కర్ణకీ
లోలంబై కలఁగ న్దరించె నిటనే లోనుండి జూడంగ ఫు
త్కారాభీలవిశాలదుస్సహవిషాగ్నిజ్వాలలన్ భస్మమై
పోవం జేసిన నాపలోకులకు నాకొక్కంబు లేదింకగన్.

అని మన కృష్ణుని చుట్టుకున్నది

య:—కటకటా యెంతటియవస్థ సంభవించెను. హా తనయా

కం॥ కట్టా క్రూరభుజంగము
కట్టలుక న్నిన్నుఁ గరువఁ గంపించితివో
తిట్టితివో పాపవిధిఁ
బట్టి మముం దలఁచి కాక బలపించితివో.

గోపాలులారా! యింక నేనిట నిలువఁజాల మా కృష్ణుఁ డున్న యెడకుఁ గొని పొండు. ఆలస్యము చేయకుఁడు దారి చూపుఁడు.

గో:—ఇటు ఇటు (అందరు పోదురు)

[తెరయెత్తగా కాళిందీమడుగున సర్పము కాటువడి నేలబడియున్న కృష్ణుఁడు గనబడును. యశోద గోపాలురు ప్రవేశింతురు]

గో:—ఓయమ్మా ఇటు ఇదిగో చూడుము అదిగో మన కృష్ణుఁడు విషము వలన చిక్కి యున్నాఁడు చూడుము ఆసంకట చూపును.

య:—[చూచి దుఃఖముతో] నాతండ్రీ నాయనా కృష్ణా అదేమి అట్లుంటివి. తండ్రీ వారిజము నిన్నింతయ్యకొనివచ్చెనా.

సీ. ఎదురు వచ్చినఁ జాల నెయ్యముగాఁ జనుదెంతు
ఎదురు వచ్చిన నేఁడు దేల రావు
చూచినఁ గృపతోడఁ జూచుచుందువు నీవు
చూచినఁ గను విచ్చి చూడ వేల
డాసినఁ బట లేక డాయంగ వత్తువు
డాసిన నేటికి డాయ విటట
పిలిచిన నో యనిఁ జెలరేగి పలుకుదు
విది యేమి చీరిన నెరుగ వింట

ఆ. వె. తలపు సేయునంత దలపోయుచుందువు
తలపు సేయనేడు దలప వకట
నే యశోద నయ్య నీకు తల్లిని
జూడ వేమి మాట లాడ వేమి.

అక్కటా పాపవిధి యెంత పలవెట్టెనదిరా తండ్రీ

కం. పన్నగము మమ్ము గరువక
నిన్నేటికి గరచె కుఱ్ఱ నమ్మ గలిగి నే

వున్నను మము రక్షింతువు
నిన్నుఁగా రక్షింప లేము నేరము తండ్రీ.
ఆమడుగులోని కెందుకు దిగితివిరా తండ్రీ సమిత్రులగు గోపాలుర
నీకై యెదురు చూచుచుండిరి.

ఉ. చూడఁగ నేమి గారవపు చూపుల మమ్ము [illegible] మా
మాట వదేమి మర్మముగ నందెలు పాదములందు మ్రోయ నే
మిఁక వదేమి [illegible] లబ్బల మ్రోగెను గోపకాంతలే
చూడఁగ నేమి [illegible] గోపకుమార వరేణ్య చెప్పుమా.

[illegible] లాలింపకుండ నే [illegible]
న [illegible] యని పిలచి యేమియు [illegible] యని పెట్టుకున్న
[illegible] రా యింక తండ్రీ

సీ. [illegible] బులు నవలత బూనిగ
నలమి భావింపువా రెవ్వ రికను
[illegible] ధన్యత నొంద
నెగిరి [illegible] వా రెవ్వరింక
[illegible]
[illegible]
[illegible]
మొక్కఁ బలికెడు వా రెవ్వరింక

గీ. తండ్రి నీవు సర్పదష్టుండవై యున్న
నిచట మాకుఁ బ్రభువు లెవ్వరింక
మరిగి పాయలేము మాకు నీతోడిద
లోక మీవులేని లోకమేల

(బలరాముఁడు వెనుక బయలుదేరివచ్చి) అమ్మా విచారమువీడుము.
మనకృష్ణుని కేమియు భయములేదు. అతఁడాదినారాయణుండు
గాని మనుష్యమాత్రుండుగాఁడు అదే చూడుము.

చ. వెఱ పఱ లేని మేటిబల వీరుఁడు కృష్ణకుమారుఁడొక్కచోఁ
గఱచి ఖగేంద్రుచందమున నక్కసదోడల నట్టె కన్నుఁగొ..

జాలకొలది పద్మపాదులకు బొబ్బిలుచుండగ నెత్తిలీలతోఁ
జిలజిలఁద్రిప్పి నైచెంబరి శేషితదర్పము కూరసర్పమున్.

యశో:—చూచి ఆహా ధన్యురాల ధన్యురాల.

ఉ. ఎట్టితపంబు చేసెనొకొ యెట్టిసుకర్మములాచరించెనో
యెట్టినిజంబు వల్కెనొకొ యీ ఫణి పూర్వభవంబునందు ము
న్నెట్టిమహానుభావులకు నెన్నడు చేరువగాని నీవు నే
డిట్టి వినోదలీల దల కెక్కి నటించెద నీఫణీంద్రుపై.

(అప్పుడు నీటనుండి నాగాంగనలు ప్రవేశించి తండ్రీ) దేవాదిదేవా
లక్ష్మీకళత్రా పురాణపురుషా (నమస్కృతు లొనర్చి)

శా. బాలుం డీతడు మంచివాఁడనుచు జెప్కా నాథుముకూర్చుండుమ
శ్శీలుం డౌటయు నైన నేముసుభగ శ్రీభాసి వైధవ్య దు
ష్టాలంకారము బొంద నోడెద మనా థాలాపమూలింపవే
చాలున్ నీపదతాడనంబు నతిభీ క్షుం బెట్టి రక్షింపవే.

అప్పుడు కాళింగుడు మనుష్యరూపముతో వచ్చి కృష్ణునకు నమస్కరించి

క. నాపుణ్యమేమి చెప్పను
నీపాదరజంబు గంటి నే నసుకాదుల్
నీపాదరజము గోరుదు
రేతదమం దున్న నైన నటమేలు హరీ.


కృ:—ఓ [illegible] రక్షించితివి గాని ముందు
[illegible]
[illegible]
నీవును నీబాంధవులును
నీవనితలు సుతులు జనుడు సేవంబుధికిన్.

(నాగులు పోవుదురు)

కృ:—యశోదకడకునవచ్చి అమ్మా పోదము రండు.

యశో:—[illegible] (కౌగలించుకొని [illegible]
[illegible])

బ—పోదము రండు. ([illegible] నిష్క్రమింతురు) [తెరపడును]



కృష్ణలీల

పంచమాంకము

(విరహముతో రాధ ప్రవేశించును)

రా:— అక్కటా ఈవిరహతాపము నేను భరింతును. అదిగో అప్పుడే పుట్టి మునిగినట్లు

సీ. విటసేనపై దండు వెడలెడివలలేని
　　　గొల్లపై హేమ కుంభ మనగఁ
గాముకి ధృతివల్లి కలు ద్రింప నెత్తిన
　　　శంబరాంతకుచేతి చక్రమనగ
మోహింపు పాంథుల నాటవులు గాల్పఁ
　　　జూపించునిప్పుల కుప్పయనగఁ
విరహిణీమృగముల వేటాడ మదనుండు
　　　దెచ్చినమోహాన దీపమనగ

గీ. వింతనునుపు గల్గి వృత్తమైయరుణమై
　కాంతితో జకోర గణము లుబ్బ
　పొడుపుగొండ చక్క బొడిచె రాకాచంద్ర
　మండలంబె గగన మండలమున

ఓకృష్ణా యెక్కడనుంటివి. ఈమోహాంధు క్రూరులైన మేనమామలు తోగిలసి నన్ను బాధించుచున్నారు. ఓకరుణాపయోనిధీ నాకు దర్శనం ఇచ్చి రక్షింపుము.

సీ. నీయధరామృత నిర్ఝరంబులు నేడు
చేరివా తెరపైఁ జల్కుకొనన్న
నీవిశాలాంచిత నిర్మలవక్షంబు
చికురబంధంబులఁ జేర్చుకున్న
నీకృపాలోకన నివహంబు మెల్లన
నెమ్మొగంబులమీఁద నెరపకున్న
గీ. నీ నవీనమాన నీయసల్లాపంబు
కర్ణరంధ్రవిదిశల. గప్పకున్న
నెట్లుబ్రతుకుదాన మెంధుజేరెడివార
మధిప నినగఁ దగదె యాదుకుయులు.

హా కృష్ణా యీబృందావన మంతయు దిరిగి తిరిగి వచ్చుచుంటిని. ఇంతకునాపై దయచూపకుండుట న్యాయమా. చిన్నతనము నుంచియు నీయందెంతో యనురాగమును జూపుచుంటివిగదా అయిన నీమల్లియుల నడిగిచూచెద (మల్లిపొదలదగ్గర కేగి)

ఉ. నల్లనివాడు పద్మనయనంబులవాడు కృపారసంబు పైఁ
జల్లెడువాడు మౌళిపరి నర్తితపింఛమువాడు నవ్వురా
జిల్లెడుమోమువాఁ డొకఁడు చెల్వల మానధనంబు దోఁచెనో
మల్లియలార మీపొదల మాటున లేఁడుగదమ్మ చెప్పరే.

మీరలిప్పుడు మాటాడరోజిలా కోర్కికాలములో మీ భాగ రాను
గును అయిన నీవంక కేగి చూచెద గాక [లోనికిబోవును]

(ఇంకొకవంకనుండి చూచక ప్రవేశించును)

హా కృష్ణా నీవే నా ప్రాణము. నీవే నాజీవితము నీవే నాదైవము యింతయేల నీవే నాసర్వస్వము. నిన్ను విడచి యొక్క నిమిష మయిన గడువజాల రమ్ము. ప్రియుడ కనుపింపుము కౌగిలి యిమ్ము ఈ తాపమింక భరింపజాల... ప్రవేశము.

సీ. ఈపంచబాణాగ్ని నేమిట నార్తును
నీమంజుభాగ్య దృష్టి నెగడదేని

నీమనశ్శ్రీ ధాంభోధి నేకోరిన [illegible]ము
నీదృష్టి నావయై నిలువదేని
నీచిత్రజధ్వాంత [illegible]
నీహాసచంద్రిక నిగుడదేని
నీవర్ణకజ్వార మేభంగి నడతుము
నీనవాధరసుధ నింపవేని

ఆ. వె. నెట్లు నిర్వహింతు మేలాగు మాలాగు
కరుణ సేయ వేని గడియ లేని
మరుడు నిర్దయుండు మననిచ్చు సేయ శ్రీ
దాకునూరయువతి ధైర్యచోర.

అదిగో వేణుగాన మానంక వినులవిందుగా వినుపించుచున్నది.

వెదకి గనుగొనియెదగాక (లోనికిబోవుచు)

(కృష్ణుడు ప్రవేశించి) అదిగో నాకొరకయి గోపికలు పలవించుచు వనమంతయు దిరుగుచున్నారు. ఇక్కడనుండి గనుగొనియెదగాక

(ఇటునటు దిరుగుచుండును) తెరలో రాధ.

సిరికిచుదార చిహ్నములు సేయ భవచ్చరణారవిందముల్
సరసిజనేత్ర నాతపము సంపదం జేకిరి నెట్టకేలకున్
మరలగ లేదు నామగని మాటలనొల్లను పద్మగంధముల్
మరిగిన తేటి యన్యరుసు మంబులచెంతకు జేరనేర్చురో.

హాకృష్ణా యీదీనురాలను రక్షింపుము.

కృ:—అదిగో మారాధ [illegible]ది.

([illegible] కృష్ణా

యిన్నాళ్లకు నాతపము [illegible] న బోవుచు)

కృ:—(దూరముగానదిగి) రాధా యేమిది.

శా. మేలా నీకు భయంబు పుట్టదుగదా మేమందరకు న్నింహశా
ర్దూలానేకపభీకురవ్యాల్ గెల్చెడిఘోరాంబు లేటెందు నే
యేలా వచ్చి నీసిఖాస మాయమంసిచ్చోటు వర్తింతు నే
చాలుం జాలులరి [illegible] సంపుంగో [illegible].

ఐశ్వర్యమును నెన్నఁగొన హర్షింపనందా

రా:—నీకిట్లుండుటబట్టియే గదా మా మనంబు లిట్లు మారిపోయినవి.

కృ:—[illegible]

రా:—(నవ్వుచు) అందరివలెనే యున్నచో నీకోసము వత్తును,

కృ:—అందరికన్న నావద్దనున్న విశేషమేమి.

రా:—విశేషములు వేరేకొని తేవలయునా నీరూపము నీసహాయము కారణములు.

కృ:—అందరికన్న నే సుందరుడనా.

రా:—చూచుకొనరాదా నాచేత చెప్పించుట యెందులకు.

కృ:—చూచుకొనుట యెట్లు?

రా:—చూపెదను రమ్ము.

కృ:—ఎట్లు!

రా:—(దగ్గరగావచ్చి సరసనునిలిచి) ఇప్పుడు చూడుము నాకన్న సుందరముగా నుంటివా లేదా?

కృ:—ఇంతమాత్రముచే నాకెట్లు తెలియగలదు.

రా:—(ఇట్లని ముద్దుపెట్టుకొనును)

కృ:—ఇంతలోనే నేసుందరుడనని యెట్లు తెలిసినది.

రా:—కృష్ణా నీవందగాడవు గాకున్నచో నేనేల ముద్దుపెట్టుకొందును.

కృ:—ప్రేమచే పెట్టుకొనగూడదా.

రా:—సుందరుడవు గాకున్న ప్రేమయెట్లు గలుగును.

కృ:—[illegible] తల్లిప్రేమ పోవునా.

రా:—తల్లిప్రేమకును కాంతలప్రేమకును సంబంధములేదు.

కృ:—అర్ధరాత్రమున వచ్చుట తప్పుగాదా.

రా:—తప్పయినచో నీవేమని చెప్పలేవు.

కృ:— చం. ఇలు వెడలన్ [illegible] సిగ్గును జంపి యత్తమా
మల నెదిరించి [illegible] మానము నూడలుచ్చి తల్లిదం
డ్రులపచి మాన్పి బంధులకు రోతయొనర్చుచు జారవాంఛలన్
[illegible]

రా:—కృష్ణా నీ వెరుంగని దేమిగలదు.

పతులన్ బిడ్డల బంధులన్ సతులకుం గాటించుచుం ధర్మప
ద్ధతి నీవంటివి దేహధారిణులకున్ ధర్మజ్ఞ చింతాప్రమా
పతిపుత్రాదిక నామమూర్తి వగుచున్ బాసిలు నీయందుఁద
త్పతిపుత్రాధికవాంఛలన్ సలిపి సంభావించు టన్యాయమే!

అది గాక

సీ. నీపాదకమలంబు నెమ్మి దగ్గర గాని
తరలి పోవంగ బాదములు రావు
నీకరాబ్జంబులు నెరినంటినఁ గాని
తక్కినపనికి హస్తములు చొరవు
నీవాగమృతధార నిండఁ గ్రోలంగఁగాని
చెవు లన్యభాషలఁ జేరి వినవు
నీసుందరాకృతి నియతి జూడఁగఁగాని
చూడ వన్యంబులఁ జూడ్కి కనలు

గీ. నిన్నె కాని పలుక నేరవుమాజిహ్వ
లొల్ల ననుచు బల్కె నోడనీవు
మానసంబు లెల్ల మరలించి దొంగిలి
తేమి సేయువార మింక కృష్ణ!

కృ:—(తనలో) ఆహా! గొప్పచిక్కె కలిగింది.

చం. వనితలు నన్నుగోరి యిటు వచ్చిరి యింక గొరంత లేదు నే
నొనరు సమస్తజంతువులు నోలిప్రియంబులు గాన నాకునై
నను నిలువంగఁ బోలదు సనాతనధర్మము లాఁచువారికిన్
పెనిమిటులన్ భజించుటలు పెద్దలుచెప్పుచుందు రెల్లెడన్

(ఆలోచించి) ఔను వీరలకు పూర్వజన్మంబున నాచే వరం
బీయంబడెనుగదా అందుచే నీ దోషము వీరలకు లేదు.

రా:—మనోవల్లభా యే మాలోచించుచుంటివి.

మ. అకటా నమ్మితి మేము క్రూరుఁడని వైరాశించి మాయిండ్లలో
సకలవ్యాప్తుల నుంచ నీపదసరోజాతంబు లర్పింపఁ జ

క్కక మేతెంచిలి మిండం డిప్యుడు ముకొనక్తుం గాంచుపో
లికం గానం దగు గావవే విడువ మేలే కాంతలన్ ఘ్రాంశలన్.
గోపాలబాలా స్త్రీహత్యాపాతకమున కొడిగట్టకుము.

కృ:—(తనలో) ఇంకను గొందరు వచ్చుచున్నారు ఈమె నింతటితో సంతోషపరుపవలయును. (తెరపడును)

[చంపక ప్రవేశించి]

ఉ. అంగజు నైన జూడ హృప యంగముగా కరగించువాడు శ్రీ
రంగదురంబువాడు మధురం బగువేణురసంబువాడు స
న్నగంజుపువ్వుదూపులకు నగ్గము జేసి లపంగలుంగనా
రంగములారా మీకడకు రాడు గదా కృపనుంచి చూడరే.

(తెరనుండి వచ్చి)

మీరేల చూపుదురు యెవరియవస్థ వారే యనుభవింపవలయును హా మనోహరా కృష్ణ యెందుబోయితివి.

ఉ. అక్కట బంధులు న్మగడు నన్నలు దమ్ములు పుత్రికాదులన్
నెక్కని రాత్రిపోకుం మన నీమృదుగీతరవంబు వీనులన్
వెక్కసమైన వచ్చితిని వేగమె మోహము నొంది నాథ నీ
వెక్కడనుంటివో యెరుగ నీక్రియ నిర్దయు డెందుం గల్గునే.

(వెనుకనుండి కృష్ణుడు ప్రవేశించి తనలో ఈగోపికలకోరికలు దీర్తునని మున్న వరము లిచ్చియుంటిని గావున తప్పదు.

చం:—(వెనుక దిరిగి చూచి) నాథా మనోనాథా నీకొరకై యింత వెదకుచు దిరుగుచుండ యింతనిర్దయ వహించుట న్యాయమా.

కృ:—కాంతా యింతయర్ధరాత్రిమున నొంటిగా నిట్లు బయలుదేరి వచ్చుట దగునా దీనివలన నెన్నియాపదలు గలుగునో తెలుసా!

సీ. బాణిణం డెరిగిన బాణంబునీకు దెగు
దంపించు నెరిగిన ఘరణాఘుడు
మామ యెరింగిన మనునెల్ల జెడిపోవు
దలవరి వినినను దగులు సేయు

తలిదండ్రు లెఱిగిన దలయెత్త వెఱచుచు
    కేలా లెఱింగిన నెత్తిపొడుచు
నాత్మజు లెఱింగిన నాదరింపరు చూచి
    బంధువులెఱిగిన బహి యొనర్తు
ఆ. వె. ఇతరు లెఱిగిరేని నెంతయు చుల్కగా
జూతురిందు నందు సుఖము లేదు
యశము లేదు నిర్భయానందమును లేదు
జారుచేరఁ బడదు చారుముఖికి

గావున మీవలు వెతకుకొనుచుండుట వెగనింటికేగుటయు సాహసము దగదు.

చం:—కృష్ణా ఆ పాతివ్రత్యమాలోచన లేకుండ వచ్చితినని దలంచితివా?

కృ:—ఆలోచించియే వచ్చినచో నీపాటికి వెనుక కరుగుదువు.

చం:—ఎందులకు.

కృ:—సుశీలత్వము గాపాడుకొనుటకు!

చం:—వెనుక కరుగనిచో పతివ్రతనుగానా?

కృ:—పరపురుషుని గోరినచో జారయని నిందగొనవా?

చం:—గోరినచో నట్లయగుదును.

కృ:—నేను పురుషుడనుగానా?

చం:—కావు!

కృ:—ఎందువలన?

చం:—సర్వభూతాంతర్యామి వగుటవలన.

కృ:—అయినంతమాత్రమున నే పురుషుడను గాకుండుటెట్లు?

చం:—పరుడవయినచో నా మనంబు నీయందాసగులదు.

కృ:—ఎందువలన?

చం:—ఇదివర కెన్నడైన నెంతమందిని గనిన నా మనంబు చలించెనా?

కృ:—ఇప్పుడేల చలించవలయును!

చం:—నీవు నా మనోనాథుడవు కనుకనే!

కృ:—నీ మనంబునకు నచ్చిన సరియగునా?

చం:— నామనం బన్యదా యెన్నడును చరింపను అందుచే సరియని యెంచితిని.

కృ:—పరులకు సరి యని దోఁపవలదా!

చం:—ఇతరులకు తోఁచకున్న నష్టమేమి?

కృ:— నష్టముగాదా జారకాంతయని నింద బొందవలసివచ్చును.

చం:— లోకులు కాకులువంటివారు. మంచిపని చేయుచున్నను చెడ్డగానే భావింతురు అట్లనిమానకుందురా.

కృ:— నీకాంతుడు విన్నచో నేమనును.

చం:—నాథా యేల నన్నిపరిశ్నార్థములతో వేసెదవు. నీవే నాదైవమనియు నీవే నాకిహపర సాధన మనియు నెంచియుంటిని. ఎంత సేపీవృథావాగ్వాదము. నిన్నుగవకుండ నరనిముసమయిన నోర్చియుండలేను అదిగాక నాపతివిన్నమాత్ర మేమగును.

మ. మగున ల్చిక్కరె తొల్లి వల్లభులకున్ మన్నించి తద్వల్లభుల్
మగపంతంబు తలంపరె తగులము ల్మాపాల నే పుట్టెనే
మగవా రారెడుమాటలే తగవు నీ మాట ల్మనో జాగ్నిచే
బొగులంజాలను కౌగలింపుము ననుం బుణ్యంబు పుణ్యాత్మకా.

(కౌగలించుకొనబోవును)

కృ:—(తొలగి) కాంతా!

కం. ధ్వనాకర్ణన దర్శన
గానంబున నాతలంపు గల్గినఁ జాలున్
బూనేదద గృతార్థత్వము
మానవతీ చనుము మరలి మందిరమునకున్

చం:—ఇంతసేపాలోచన చేసి చెప్పినది ... చాలు చాలు

సీ. కుండలదీప్త గడమును కుంచితకుంతలజాలమున్ సుధా
మండితపల్లవాధరము మంజులహాసవిలోకనంబునై
యుండెడి ముఖంబు గని యుండగవచ్చునె మన్మథేశ్వుతో
దండవిముక్త బాణముల దాసులమయ్యెన మాదరింపవే.

[అని కౌగలించుకొనుచుండ తెరపడును]

(తెరయెత్తగా గోపగోపికాసంఘము నిద్రించుచుండును చుట్టును దావాగ్ని ప్రజ్వలించుచుండును]

1 గో:—[లేచికన్నులు నలుపుకొనుచుచుండి నలుదిక్కులుచూచి)అయ్యబాబో యిదంతా తగులడిపోతూంది లేవండరోయ్ లేనండి ఒరేపుల్లన్నా ఒరసరేన్నా ఒరే సూరన్నా లెండిరా లెగండిరా సచ్చిపోతాం సచ్చిపోతాం లేవండి మీనిద్ర తగలెయ్యా లెగండిరా లెగండీ.

2 గో:—ఇంకోకపక్కకుదొర్లి యీశివరాత్రింతలు తగలెయ్యా కాస్సే పయినా కునుకోనివ్వడు.

1 గో:—ఓరి నీనిద్ర తగలమెట్టా యిదంతా మండిపోతుందిరా ఒకగ డియకు పెద్దనిద్రయి పోతూందిరా లేవండిరా.

2 గో:—(లేచి నలుదిక్కులు చూచి) అవునరోయి నిజమే నర్రోయి లేవండి కార్చిచ్చంటుకుంది అప్పుడే మంటలు మీద కొత్తు న్నాయి (వరసనుంచి అందరును లేపును) అందరును లేచి యిటునటు పరుగెత్తుదురు.)

1 గో:—బాబోయి చుట్టూ అంటుకుంది మనం పోయేటందుకు దారే గామట్టం లేదు రా బాబూ

2 గో:—ఈపక్క నుంచిపోవచ్చునేమో సూత్తానుండు (అటునడచి) అయ్యో దేవుడా యెంతగతొచ్చిందిరా.

(అందరును గోల పెట్టుచుందురు)

ఉ:—(లేచి) ఓకృష్ణా! ఆపద్బాంధవా రక్షింపుము. (అని మూర్ఛపోవును)

గో: అమ్మయ్యో బాబయ్యో అని (ఏడ్చుచుందురు)

కృ:—[ప్రవేశించి] గోపగోపికా జనంబులారా భయపడకుడు నేనీ దావానలంబు బోగొట్టెద నొక్కసారి యందరును గన్నులు మూసికొనుడు. (అందరు నట్లుచేయును దావానలము చల్లారును

2 గో:—(చూచి) కిట్టయ్యా మళ్ళీనూయమ్మకడుపులో బుట్టినట్టేఉంది నీమాత్రం యెంతు దయ్యా యిట్టే ఆరిపోయింది యింకరండిరా యింటికి పోదాం. [అందరు నిష్క్రమింతురు.]



కృష్ణలీల

షష్ఠాంకము

రంగము. మధురాపురము.

[కంసుడు విచార క్రోధములతో ప్రవేశించును.]

కం:—(విచారముతో) అప్పుడు చంపకుండ విడిచిపెట్టినందులకు గదా యీవసుదేవుం డింతపని యొనర్చెను. ఆనారదుం డీసంగతి యంతయు నెరిగింపకయే యున్నచో నాకేమి తెలియగలదు అకే దుర్మార్గా వసుదేవా యెంతపనిచేసితివి ఇంటనుండి ఇంటివాసములను లెక్కపెట్టితివిగదరా ఆనారదుండే యడ్డపడక పోయినచో నీపాటికి యమసదనమున జేరియుందువుగదా. ఛీపాపీ నిన్నేమిచేసినను పాతకము రానేరదు ఎవడురా ద్వారముకడ నున్నవాడు.

భటుడు:—చిత్తముమహాప్రభూ [యనుచు ప్రవేశించును.]

కం:—నీవేగి చాణూరముష్టికులను దోడ్కొనిరమ్ము.

భటు:—(చిత్తము అనుచు నిష్క్రమించును.)

కం:—(అట్టహాసముతో లేచి) ఏమీ నారదుడు వచించిన వాక్యములు చూడ నారామకృష్ణులే నాతో విరోధమును బ్రకటించుచున్నారట యేమీ.

శా. ఎందున్ నన్నెదిరించి పోరుటకు దే వేంద్రాదులుం జాలరీ
బృందారణ్యమునందు నిప్పుడు మదాభీరార్భకు లాగ్రిమగో
విందు [illegible]లుచున్నవారట రణోర్విన్ గంసు నొప్పింతుమంచుం
దర్పంబులు పల్కుచుందురట యీ చోద్యంబులన్ వింటిరే.

(చాణూరముష్టికులు సత్వరముగా ప్రవేశించుచున్నారు)

చా:—దేవా జయ మగుగాక.

ము:—మహారాజా మమ్ముల బిలువనంపిన కారణ మేమి.

కం:—ప్రియసేవకులారా చాణూరముష్టిలారా వినుండు బృందావనమున మద్విరోధి లగు రామకృష్ణులు పెరుగుచున్నారు వారలనిటకు ధనుర్యాగమునకు రావలసినదిగా బిలిపించెద అప్పుడు మీ ప్రతాపములు చూపవలయును.

చా:—(చేతులు చరచుచు) మహారాజా మాకు బిండివంటలతో భోజన మొనరించినంత సంతోషము.

ము:—మాభుజములతీట గొంచెము తీర్చుకొనుసమయము వచ్చినది.

కం:—సేవకులారా !

శా. నిర్నాణంబుగ బోర నేర్తురు మహా వీర్యప్రతాపాది సం
పన్నుల్ మీరలు మేటిమంతమునసన్ బ్రఖ్యాతులై పెంపుతో
మన్నా బలకృష్ణ బెసకువం మర్దించి మత్ప్రీతికా
సన్నద్ధులు కయుపుంజనుల్ పొగడనో చాణూర యోముష్టికా.

చాణూర యింతకన్న మాకు గావలసిన దేమి.

ము:—మహాప్రభూ నల్లులను నలిపినట్లు నలిపివైచెదము.

చా:—ఈబాలురా మాతో మల్లయుద్ధ మొనర్చువారు వారికి కాల, మాసన్న మయినది గాబోలు.

ము:—ప్రభూ మాకు సెలవు దయచేయుదురా

కం:—జాగ్రత్తగా నుండుడు పొండు. (చాణూర ముష్టికులు బోవుదురు

కం:—సేనకా.

సే:—ప్రవేశించును (కంసుడు నేపథ్యమున)

కం. పసువిన్యాసములు సేయుచు
పసుపతిం బ్రియముగ గాగ పావించిచతు
ర్దశినాడు ధనుర్యాగము
విశదంబుగ జేయవలయు విజయవ్యాకరుకున.

ఈ ప్రకారము పట్ణమంత చాట బంపుమని సేవకుల నాజ్ఞాపింపుము మరియు మనయక్రూరు నిటకు దోడ్కొని రమ్ము పొమ్ము.

సేవ:—తమ సెలవుప్రకార మొనరింతును [పోవును]

అక్రూ:—(ప్రవేశించి) రాజా పిలువనంపిన కారణమేమి.

కం:—[లేచి అక్రూరుని చేయిబట్టుకొని] అక్రూరా నాకును నీకునుగల చిన్ననాటనుండి యున్న మిత్రత్వమునకు ఫలము జూపుకాల మాసన్నమయినది వినుము.

గీ. నాకు నెరచి సురలు నారాయణుని వేడి
కొనిన నతఁడు వచ్చి గోపకులము
నందుఁ కృష్ణమూర్తి యానక దుందుభి
కుదితుఁడయ్యె ననగ నొకటివింటి.

గాన్రన

శా. అక్రూరత్వముతోడ నీవు మన నక్రూరనామంబు ని
ర్వక్రత్వంబునఁ జెల్లమైత్రి సలుపఁగ వచ్చునిన్నినుం జేరి నీ
వక్రోధురెడవు మందలోన బలకృష్ణాభీరు లస్మద్వినా
శక్రీడారతులై చరింతు రట యో జం దెచ్చి యొప్పింపుమా.

ఈయుపకారం బొనరించి ధనుర్యాగ మనుమషఁగల్పించివారలనెట్ల యిన దోడ్కొనిరమ్ము ఎట్లయిన వారలజంపవలయు.

అ:—ఏయుపాయ మాలోచించితిరి.

కం:—అక్రూరా వినుము.

శా. కొండ ల్గూలగ ద్రొబ్బు కొమ్ముర తువిన్ గోపించి కోరాడుచో
దండిందట్టి వధకరించునొక వేదండంబు నాయింట బ్ర
హ్మాండం బై నగదల్ప నోపు బలకృష్ణాభీరులం బోరిరో
ఖండింప డడలెంతదాని కదియుంగా దేనియక్రూరకా.

అ:—(తనలో) అమ్మయ్యో యెంతపన్నుగడలు పన్నుచున్నాడు.

కం:—మనవద్దనున్న చాణూరముష్టికుల వెరుంగుదువుకదా వారలను జయించువారీజగమున నేరు వారలప్రతాపంబు నేనెరుంగుదును

వారిరువురు నారామకృష్ణుల నవలీలనధింపగలుగు అప్పుడు మనశ
త్శల్యమునశించును అనంతరము వసుదేవాదు లందరిని జంపిసు
ఖముగా మిత్రులతో రాజ్యపరిపాలన మాచరించుకొనవచ్చును.

అ:—(తనలో) వీనికి మృత్యుకాల మాసన్నమగుటబట్టియే యీబుద్ధు
లుత్పన్నము లగుచున్నవి. కానున్నది కాకమానదు [ప్రకాశ
ముగా] రాజా, అట్లునే తీసుకొనివచ్చెదను.

కర:—కొంతమనశ్శాంతి యయినది. పోదమురమ్ము. [యిరువురు నిష్క్ర-]

రంగము బృందావనసమీపము. (అక్రూరుడు ప్రవేశించును.)

అ:—(తనలో) ఓకృష్ణా! దేవకీనందనా నీదర్శనాపేక్షచే బయలుదేరి
వచ్చుచుంటిని. దురాత్ముం డయినకంసహంతకుడు నీయన్నల
నార్వురం జంపియు నింక మిగిలియుండిరని నారదునివలన విని
మీయిరువురం జంప నిశ్చయించి మిమ్ముల దీసుకరమ్మనినన్ను
బుత్తెంచెనో దేవా లోకరక్షకా నీమాయాజాలము నెరుంగ
నెవ్వారితరము (ఆలోచించి) ఇంతగా ప్రయాణమై యేగుచున్న
నన్ను జూచి యేమనునోగదా.

మ. ఇత డాకంసునిచేత బంపబడిన న్హింసింప నేతెంచినాఁ
డతిదుష్టుండని చూచునో సకలభూ తాంతర్బహిర్మృగ్యసం
గతుఁడాటం దలపోసి నన్ను సుజనుం గా జూచునో యెట్టియు
న్నతిఁ గావించునో యేక్రియం బలుకునో నాభాగ్యమెట్లున్నదో.

విరోధివద్దనుండి వచ్చినంతమాత్రమున నన్నేల మన్నింపకుండును
సమస్తమునిజనమానసముల నెరింగినయాతను నా చిత్తమెరుగ
కుండునా భక్తుల రక్షింపకుండునా.

(ముందునకు నడచి) యిదిగో బృందావనము శ్రీకృష్ణునిచే త్రొక్క
బడిన భూములు గన్నను గొంతపుణ్యము కలుగును.

ఉ. ఎన్నఁడు సైనయోగివిభు లెవ్వనిపాదరాగ మెంతయున్
గన్నులఁ గాన రట్టిహరి కౌగిట జేర్చుచు కెట్టఁబట్టుచున్
దన్నుచు గ్రుద్దుచున్నగుచు దద్దయు పైబడి కూడియాడుచున్
మన్నన సేయువల్ల బకుమారుల భాగ్యము లింతయొప్పునే.

(ముందునకు నడచి) అదిగో ఆదెసనుండి రామకృష్ణులేగాబోలు నిటే వచ్చుచున్నారు అదిగో నీలమేఘశరీరము అల్లదిగో హస్తమున వేణుదండము ధన్యుడను ధన్యుడను.

ఉ. ఎట్టితపంబు సేయబడె నెట్టిచరిత్రము లబ్ధమయ్యెనో
ఎట్టిధనంబు లర్థులకు నీబడనో తొలిబామునందు నా
యట్టవివేకహీనునకు నాదిమునీంద్రులు యోగదుష్టులకా
బట్టగలేనియీశ్వరుని బ్రహ్మమయుకా హరిజూడ గల్గెనిన్.

[రామకృష్ణులు ప్రవేశించుదురు.]

రా:- ఈత డెవ్వరో గదా.

కృ:— పట్టణ వాసివలె నున్నాడు.

అక్రూ:— కృష్ణా ఆపద్భాంధవా లోకరక్షకా ధన్యుడనయితిని నీమహిమల నెరుంగ నెవ్వరితరము మొన్ననారదుండుచెప్పగావింటి.

ఓరామకృష్ణులారా నేనక్రూరనామధేయుడ నాదిమధురాపురము కంసునిపంపున ధనుర్యాగము చూచుటకు తీసికొని పోవవచ్చితిని. ఆక్రూరరాక్షసుడు మిమ్ము నెట్లయిన వధింపవలయునని యాలోచించుచున్నాడు. ఎట్లయిననేమి. ఆదివిరాట్స్వరూపులైన మిమ్ముగని ధన్యాముడనైతిని.

బ— అక్రూరా నీవు మాబంధుసంతతిలోనివాడ వగుటచే మావారిం గాంచినట్లే సంతోషముగానున్నది.

మ. శుభమే నీకు ప్రమోదమే సఖులకు జుట్టాలకు స్సేమమే
యుభయంబే ప్రజకెల్లగోత్రములు ని త్యానందమే మామము
క్తభయయుండే వసుదేవదేవకులు ద త్కారాగృహంబందు మ
త్ప్రభవజ్యానిబద్ధులై బ్రతికెరే ప్రాణానిలోపేతులై

అ:— దేవా ఉండరును గుశలులైయున్నారు దేవకీవసు దేవులను మిగుల కారాగారమున పంపించినాడు. వారిరువురి ట్లున్నంతకాలము కంసుడు ముక్తభయుడై యుండుటయెట్లు అనుచుండేగదా మిమ్ములను దోడ్కొని రమ్మని మమ్ము పంపినాడు.

కృ:—అక్రూరా మమ్ములను జంపుటకా మాయందు స్నేహము నెర
పుచున్నాడు ఏతయాలోచ నాలోచించినాము వెదుకఁబో
యిన తీగపదములకే దగినట్లు మేమును మాతాపితృ దర్శన
మునకు వేగిరపడుచు నగరప్రవేశమునాలోచించుచు నేఁగున్నా
ము ఆపదుచే మామామ మేలు చేసినవాడే యగును.

మరియు నింకొకటి యడుగ మరచితిని.

మ. నెరి నే డిక్కడ నీవు రాగ పగతో నీతోడ నేమైన నా
కెరుగం జెప్పుమటంచు జెప్పరుగదా యేమాదు నావార్త లే
తెరగున్ లేవని డస్సిరో వగచిరో దీనత్వముం జెందిరో
చెరలో నాతలిదండ్రు లెట్లు బడిరో విన్పింపు మక్రూరకా.

అ:—శ్రీకృష్ణా మీతలిద డ్రులు కారాగారబద్ధులై ఏమనిచెప్పగలుగు
దురు కారగారమోక్షణము మాత్రి మాశించి యున్నారు.

బ:—అక్రూరా కుమారులుగలిగియుండి వారిట్లు బాధ లనుభవించు
చున్నారు మేముండి నేమియు చేయజాలనివారమయితిమి.

కృ:—(కోపముతో) ఏమీ మాతలిదండ్రులను బాధించుచున్నాడా
కంసుండు ఆదురాత్మునికి కాలమాసన్న మగుటంబట్టియే బుద్ధి
దుర్మార్గమున కొడిగట్టుచున్నాడు కానిమ్ము.

బ:—అక్రూరా మల్లరంగోత్సవ మెప్పుడు జరుగును.

అ:—రామకృష్ణులారా రేపు చతుర్దశినాడు ధనుర్యాగము చేయుట
కును మల్లరంగోత్సవమునకును నిర్ణయింపబడినది.

కృ:—అట్లయిన రేపు మాప్రయాణమా ! సంతోషము.

అ:—దేవా శ్రీకృష్ణా నీనిజరూప మొక్కసారి చూపి ధన్యుంజేయుము

కృ:—అక్రూరా అటుచూడుము [తెరపై ఆదిమూర్తి గనుపడును)

అ:—(చూచి కన్నులు మూసికొని) తెరచి దేవా భక్తచింతామణీ
సచ్చిదానందమూర్తీ ధన్యుడను నాజన్మ పావనమయినది.
యింక నాకోరికయు లేదు కృష్ణా.

నీవు యశోదబిడ్డడవె ●రజనేత్రి సమస్త జంతుచే
లోకదితాత్మ ప్రీశుండవు తొల్లివికించి దలచి లోకర

తేవిధ మాచరింపుమని సన్నుతి సేయఁగ సత్కులంబునన్
భూపలయంబు గావనిటు పుట్టితి గాదె మహోహరాకృతిన్.

కృ:—అన్నా రా సాయంకాలమగుచున్నది గృహంబునకుబోదము రమ్ము అందరు పోవుదురు. (తెరపడును)

రంగము—మధురానగరములోని వీథి. గోపాలుడు రజకుడు ప్రవేశము

గో:—ఒరే చాకలీ మారామకృష్ణయ్యలు మీరాజగారిని సూడమోతున్నారు కనుక నీమూటలో మంచిబట్టలారికియ్యాలంతే.

రజ:—ఓరి యెవడవురా నువ్వు ఒళ్లెరకుండా పేలుతుండావు.

గో:—యేంటీ నేనాకిట్టయ్యెతో తిరిగే గొల్లాయన్ని తెలిసిందా

రజ:—ఓరి వెర్రిగొల్లోడా సాలు సాలు నీవడిలో ఉండవలసినోడవే రాజబటులొచ్చారంటే యేసుకుంటారుపో.

గో:—ఏం జేస్తారేంటి.

రజ:—పానాలు దీసేత్తారు.

గో:—నేనేం తప్పమాట లన్నానని పానాలుదీత్తారు బట్టలు మనుస్సులుకట్టుకోకమోతె దూళ్ళుగట్టుకుంటాయా యేంటి.

రజ:—ఏంటీ యీబట్టలెవరివో యెరుగుదువా మారాజులోరవి . అసవిలో అళ్ళుకుట్టుకునీవిగావు.

గో:—నాకక్కర్లేదులే మారామకిట్టయ్యలు గట్టుకోగూడదా.

రజ:—అలాంటి అడివిమనుసులకా యీబట్టలు అళ్లని రమ్మనుసెప్తాను

గో:—ఆయ నొచ్చేరుంటే నీపని తీర్చేస్తాడు లే

రజ:—ఏంటీ పొగరెక్కుచున్నావు అదీ చూద్దాం రమ్మను.

రామకృష్ణులు ప్రవేశించుచున్నారు.

రా:—కృష్ణా అదిగో మనగోపాలు డీచాకలితో దెబ్బలాడుచున్నాడు చూడు.

కృ:—గోపాలా యేమిటది.

గో:—కిట్టయ్యా సమయానికొచ్చావు సాకలోడునీకు బట్టలియ్యమంటే యీటంలేదు సూడు.

కృ:—ఒరే చాకలి.

ఉ. విందులమైన రేశ్వరుని వీటికి వచ్చితి మేము మాకు మా
మందలలోనం గట్టికొన మంచిపటంబులు లేవు నీయుడిన్
సుందరధౌతిచేలములు శోభిలుచున్నవి తెమ్మ నిన్ను మే
లందెడి నిమ్ము రాజుదెస నల్గిర మోరల కాన్వ మూగ్రిణీ.

చా:—ఏంటేడీ రాజుగారి బట్టలు మీకియ్యాలా మీరు గట్టుకుంటారా ఏంటీయింత సాలుసాలూరుకో సచ్చిపోగలవు ఏనాడయినాగట్టేవా

రా:— తమ్ముడా ఊరకుండు వేల ?

కృ:—ఒకచరుపు చరచి నేలబడపయిచి యీాడ్చి నీబాబూ యేవడొస్తాడురా అన్నా మంచి నటంబుల ధరింపుము [మూటలోనుండి తీసికొని ధరింతురు]

గో:—నేనివి తీసుకుంటా (ధరించును)

గో:—నేనివి తీసుకుంటా (ధరించును)

రా:—తమ్ముడా యీబట్టకు తగినట్లు సుగంధద్రవ్యము లుండవలదా

కృ:—అన్నా మనము బయలుదేరిన వేళనుబట్టియే అన్నియును సమకూడును.

[అంత నొక మాలాకారుడు చనుదెంచి] మహాభాగులారా సేవకుడు నమస్కరించుచున్నాడు.

రా:—లెమ్ము నీవు రాజుగారి సేవకుడవయ్యు మమ్ముల నారాధించితివి సంతోషము.

కృ:—సుధామా నీకోరిక యేమి ?

మా:—మీదర్శనభాగ్యము గలిగినది. వేరుకోరిక యేమిగలదు. మహాభాగులరా నాయుడతభక్తి నంగీకరింపుడు [చెరియొకహారమును మెడయందుంచి యిరువురకు గంధమలంకరించును.]

కృ:— రాజుగారిని చూచుటకు మేమి వేషములతో పోవుటయేమంచిది.

(తెరలో కలకలము.)

మా:—(భయముతో) అయ్యాలారా! ఇంకెట్లు బ్రతుకగలము అదిగో కువలయాపీడము ను మనవ కె కేడొలుచున్నారు. దాని యెదురు నించుటకేయిన శక్యమగునా.

కృ:—(చూచి)

శా. ఓరీకుంజరపాల మాదెసకు నీ యుద్యన్మదే భేంద్రమున్
త్రేరేపం బనిలేమ దిప్పు మరలం బ్రేరేపిన న్నిన్నుగం
భీరోగ్రాశనితుల్యముష్టి హతులన్ భేదించి నేడంతకుం
జేరం బుత్తు మహత్తర ద్వీపముతో సిద్ధంబు యుద్ధంబునన్.

రా:—ఏమియు వినిపించుకోకుండ నీవంకకే దోలుతున్నాడు.

కృ:—(నడుము బిగించి) అన్నా మీరిట నుండుడు దానిమదమణంచి వచ్చెద (పోవును)

రా:—గోపాలా చూచితివా మనకృష్ణుడా యేనుగు నొక్కదెబ్బతో చంపివచ్చుచున్నాడు.

గో:—కిట్టయ్యా మంచిపని జేసేవు.

[కృష్ణుడు ప్రవేశింపగా రాముడు కౌగలించుకొని] తమ్ముడా మదద్విపేంద్రమింతసులభముగా జచ్చునని తలంపలేదు.

కృ:—అన్నా దానికేమి గాని మనమింక మల్లరంగమునకుబోదము.

రా:—సరే నడువుము. ఇంచుక ముందునకు నడతురు.

తెరయెత్తగా మల్లరంగము గనుపడును సభ్యులు కూర్చుండి యుండగా చాణూర ముష్టికులు ప్రవేశింతురు.

చాణూ:—ఓహో కృష్ణా! వచ్చితివా.

మ. వనమార్గంబున గోప బాలకులతో వత్సంబులన్ మేపుచున్
బెనగన్ మిక్కిలి నేర్చినారనుచు నీ పృథ్వీజను ల్సెప్పమా
మనుజేంద్రుండిట మిమ్ము జీరబనిచె న్మల్లాహవక్రీడకున్
జనదే కొంత పదాక్రమింపమనకున్ సభ్యాళి లోకింపగన్.

కృ: – ఆహా అందుకు సందియ మేమి అట్లే వినోదింపవచ్చును గాని

ఉ. పాములు లేము పిన్నలము సత్వము గల్గనరాదు మల్లసం
గ్రామవిశారదుల్ కులిశ కర్కశ దేహులు మీరుమీకడన్
ఏము చరించుటెట్లు ధర ణీశుని వేడ్కలు సేయువారముం
గాము వినోదముల్ సలుప గాదవచ్చునె యొక్క మాటికిన్.

చా:—అయినచో మాయిరువురతో మీయిరువురును బోరెదరా?

రా:—పోరుటయే మీయొద్దనించుక మల్లయుద్ధ మభ్యసించెదము.

చా:—అయినచో నెవ రెవరిని గూడ పోరుదురో దెలుపుము.
కృ:—ముష్టికునితో మారాముండు బెనగును నీతోనేను బెనగి మల్ల యుద్ధనైపుణ్య మొసంగెదగాక.
రా:—ఆలస్యమేల ముష్టికా రమ్ము నడుము బిగించును.
ము:—(కోపముతో)
శా. నాతో గోరంగ నెంతవాడ విసిరో నాసాటియే నీవు వి
ఖ్యాతుడం గులజుండ సద్గుణుడ న త్యూర్జస్వభావుండ నీ
కేతాదృగ్విభవంబు లెల్లగలవే యీవీటం బోరాటల్
వేరితల్ చూడంగ కుప్పిగంతు లిడుటే వీక్షించు గోపార్భకా.
నా.—అప్పుడే యీ గర్వోక్తులేల యిల్లలికినంత నే బండుగ గాదు సభ లోనున్న కంసుడు తనమనంబున
శా. స్నాణున్ మెచ్చడు బ్రహ్మం గైకొనడు వి ష్వక్సేను సవ్వనే జగ
త్ప్రాణున్ రమ్మన ఎడీడుగాదని మహా బాహాబలప్రౌఢి [illegible]
[illegible] డాజికి నెల్లి నేడంతు వైచిత్రి న్వినోదించు నా
[illegible]రుం డొక గోపబాలకున్ శక్యుండు గాకుండునే.
కోరిక తప్పక దీరగలదు.
చా:—కృష్ణా ఆలస్యమేల రమ్ము.
కృ:—సిద్ధము అదిగో-అన్న ముష్టికునితో కలపడబోవుచున్నాడు.
చా:—కృష్ణా ఇంచుక యాలోచించుకొనుము.

సీ. మహిమతో నుండగ మధురాపురముగాని
పోలుపారర వైకుంటపురము గాదు
గర్వంబుతోనుండ కంసునిసభగాని
సంసారరహితుల సభయుగాదు
ప్రకంటి వినగ నా బాహునాదము గాని
నాదువీణాస్వ రంబు గాదు
చదురులుండగ మల్ల జననివిగ్రహము గాని
రమతోడి ప్రణయ వి గ్రహముగాదు

గీ. వెలపి తిరుగంగ వేదాంత వీధిగాదు
మొరిగి సోముసమనముల మూలగాదు
సాగినడువంగ భక్తుల జాడ గాదు
శౌరి నామోళ్ల నీవెందు జనియెదింక.

కృ:— చాణూరా శౌర్యములాడనేల రమ్మ.

చా: - (తనలో) మాకంసుని ఋణ మింతకాలమునకు తీరుకాల మాసన్నమయినది [ప్రకాశముగా] రమ్మ.

[కృష్ణచాణూరులను రామముష్టీరుకులును అనేకవిధములుగా మల్ల యుద్ధ మొనరింతురు.]

చా:—[తనలో] అమ్మయ్యో వీనిది వజ్రశరీరముగాని మానుష దేహముగాదు వీని ముష్టిఘాతములు నాకే బాధ గలిగించుచున్నవి.

ము:—ఈబాలుడు దైవముగాని మానుషమాత్రుడుగాడు (కొంతయుద్ధముసలిపి రామకృష్ణులు ముష్టికచాణూరులను సంహరింతురు)

కృ:—[రామ ని కౌగలించుకొని] అన్నా యిక్కడికి వీరలసరి యెవరు.

కం:—[సభామధ్యమునుండి లేచును.]

సభ్యులు:—విజయులగు మిమ్ముల నభినందించుచున్నాము.

కం:—(కోపముతో) సేనానాయకులులారా యేమి యీయల్లరి వీరులను జూడగా సల్లరి కేళించినట్లున్నది. (చిందులు దొక్కును)

కృ:— ఏమీ విజయులగు మమ్మభినందించుటకు నీవిట్లు పలుకుచుంటి వా నీనాలుక చేలికలుచేసినను పాపములేదు.

కం:— ఏమీ గ్రుడ్డువచ్చి పిల్లను వెక్కిరించుచున్నది చూచుచుంటి రేమ గెంటుడు.

రా:—తమ్ముడా! యెంతసేపువీనితో సరసమువీని కించుకబుద్ధిచెప్పుదునా.

కృ:—వలదు నేనేచెప్పెదను. (సభామధ్యమునకరిగి) కంసుని జట్టుపట్టుకొని క్రిందికీడ్చి ఏమి పేలుచుంటివి మమ్ములను ధనుర్యాగమునకు బిలచి గెంటుమనుచుంటివా యీపాటికినోరుమూయుము

కం:—(కోపముతో లేచి కత్తిజళిపించుచు) ఇదిగో చూడుము నీమస్తకము ఖండింబడుచున్నది ప్రాణముల కాపాడుకొని వేసిపారిపొమ్ము

కృ:- ఇకనీకు నవకాశమీయుట తగదు (జట్టుబట్టుకొని క్రిందబడదన్ని కంఠమునదిమి చంపును. [తెరలో]

ఏనుఁగురా మాయున్నను వధించినవాఁడు

కృ:—అదుగో కంససోదరులు క్రోధముతో వచ్చుచున్నారు వారలను జూచె కాలమాసన్న మయినదిగాఁగోలు.

రా: తమ్ముఁడా? నీవు శ్రమపడవలదు. వారలను చక్కఁబెట్టి వచ్చెదను (లోనికి బోవును)

ఒకసభ్యుఁడు:—సభ్యులారా, చూడుడు అదిగో రాముఁడందరను వధించి రక్తాభిషిక్తుఁడై వచ్చుచున్నాఁడు.

కృ:—(రాముని కౌఁగలించుకొని) అన్నా యింకనాలస్యమెందులకు మాతా పితృసందర్శనము చేసి రాజ్యమరాజకముగాకుండ మాతామహునుగ్రసేనుని పట్టాభిషిక్తుం జేయుదము.

రా:—అలాగే చేయుదము నడువుము. రండు. (అందఱు నిష్క్ర)

సాంగ్సు

చంపఁబోకుమా । అన్న అన్నయ్య అన్న ॥చం॥

1 చిన్ననాటి నుండి నీవు । మన్నన । చేయుచునిపుడు
కన్నన కాపాడుము । అన్నా యెత్త నానేనీకు ॥చం॥

2 నిన్నగాక మొన్న పెండ్లి । యెన్నగ నతివైభవమున
క్రన్నన జేసితివిగాదె । మన్నించుట తగదే నన్ ॥చం॥

3 నీవే తల్లిదండ్రియనుచు । నెమ్మది నమ్మిన నన్నిటు
గావకున్న లోకులు ని । న్నని నగరే యిది తగునా ॥చ॥

4 చక్రవర్తి వైననిన్ను । చంపుననుచు వచియించిన
నాక్రియ మెరుగవలదే । యెవ్వరైన నమ్మరురే ॥చం॥

2 వసుదేవుని కీర్తన.—1 బావనా । మాట వినుమా
యిదె ఘనమా । యికజనుమా ॥బా॥

2 యెవ్వరో వచియించితిరని । దవ్వుగ నాలోచింపక
జవ్వనినిటు క్రూరరాసిని । జంపదలచ న్యాయమానే ॥బా॥

3 అష్టగర్భమట । కష్టములను గూర్చునంట
నష్టజాతకంబుగాదె ! నమ్ము టెట్లు యీమాటలున్ ॥బావనా॥

(3 కంసుడు కీర్తన]

చాల్చాలూ మూరకుండుమా । నీసదొబ్బదలనిక గట్టిపెట్టుమా ॥

చాల్చాలూ దూరముండుమా॥
ఆకాశమున నశరీరవాణి । మీయష్టమగర్భమునన్ జంపునట । దా
కేకవేయ । దీనిప్రాణముల నే ప్రకటముగా విడిచి యెట్లు
సైతురా ।చాల్చా॥

(దేవకి కీర్తన)

అన్నయ్యా దయన్ జూడుమా నీకన్న దిక్కెవ్వరీ భువిని ॥అన్న॥
యింతకాలము పెంచినీవే । యింతకఠిన మూనియుండుట తగునే
చెంత జేరుదాన నెవ్వరి । నింతవేడుకొందు నకటా ॥అన్న॥

(5. వాసుదేవుడు కీర్తన.)

శాంతినొందుమా బావా శాంతినొందుమా॥
వింతగా శరీరవాణి । వెనుకజెప్పినదిగావున
పంతమూని నెల । నాదుప్రార్థనంబు విని తదుపరి ॥శా॥

(6 కంసుడు కీర్తన)

చాల్ చాల్ పోనీ సామవాక్యములన్
వెలనాదు ప్రాణములకు । కాలసర్పమైనదీని । లీలగా నిగ్రహింపగానే
జేలనేవిడువనోరా ॥చాల్॥

(7 వాసుదేవుడు కీర్తన)

కాదు కాదు బావా నీవు కరుణజూడుమయ్యా॥
అతివను జంపగనేల । అష్టమగర్భకునిత్తుగా
కుతుకములుతో నిన్నుగోరు । కొనుచుంటిని నన్నుగనుమా॥
సతిజంపనేలా । యీ పాపమందనేలా
సుతలనీకిచ్చినచో । యిడుములు నీకుండవుగదా ॥కాదు॥

(8 బ్రహ్మ శంకరుడు యింద్రుడుకలసి పాడెడు కీర్తన)

శ్రీత్రిలోకా నాథా వందనం । త్రిలోకవంద్యం పూజితాంఘ్రి
నీ—నా—థా—రా
మారజనక క్రూరాపజితా—మంజుభాషణా
దేవా—బ్రోవా—రావా—వేగ ॥శ్రీ॥
దుష్టులెల్ల సాధుజనుల । కష్టపెట్టుచుండిరిగా
నిష్టలెల్లమంటగలిసె । నీవుపేక్షించనేలా
జాలా—మేలా—చాలా—చాలూ—శ్రీ

(9 గోపికా స్త్రీలు కీర్తన)

ఏమని జెప్పుదుమమ్మ । మేమెటుల సైతుమమ్మా
నీకుమారుఁడు జేసెటి । కొంటెపనులనెల్ల ॥ఏ॥
యింటిలోననుండి । వంటజేసుకొనుచుండ
జూపి వెనదింటు । బారిపోయె ॥ఏ॥
మాపిల్లస్నానమాడుచుండ । దొడ్డికడకేగి కోకకట్టుకొమనిచ్చె

(10 గోపాలురు కీర్తన)

కిట్టయ్యా—ఆడుకొందుమా—కిట్టయ్యా
ఉట్టిలోచుట్టాలుబెట్టి । నట్టయడవికేగుదుము
గుట్టాలెక్క-చెట్టుల కోతికొమ్మచ్చి ॥ఆడుదుము
ఆవులను మేతకంపి । అందరముగూడిమనము
సావకాశముఁగాను । మనముచల్దికూళ్ళుదిన్న ॥కిట్ట॥

(12 కృష్ణరాముకీర్తనలు)

గోపాలబాలకా ! నీపరాక్రమంబెట్టిదో కందుఁ
యిదిగో । యీమల్లసభయందుఁ ॥గో॥
కృ:— మల్లరంగమన్న । యుల్లమొప్పంగెడువలె జూతురమ॥
ముష్టికుఁడు బలరామునితో ॥గో॥
ముష్టికుండునా ! ముష్టిజూడుమిది । నష్టము జూపుసుమా
నాపై నిష్ఠురమెంచకుమా ॥ము॥
రాముడు—భీరములేలా—సూరత్వమునదో—స్వారంబు
జూపుముచాలా—యిటుకుఱులాడగనేలా ॥భీ॥

(13 కంసుడు కృష్ణునకు డైలాగ్)

కం— పట్టుడి కట్టుడి కొట్టుడి నెట్టుడీ.
క్రూరాత్ములు—భీరంబుల— తోరంబుగా బలకఁ
ఘోరాసిని—వీరితలలు—దూరంబుగా పడద్రుంతుఁ
కృ—క్రూరులుమా— దూరులుమా భీరులుమా ఛీఛీ
మారాడకు - నోరెత్తకు దూరముగా పోపో
యికసాగవు—తెగసాగక— మగతనము వీడిపోపోరా॥

Printed by K. T. Rao Sons, E. G. 60 Copies 1000
Printed at Rajeswari Press, Rajahmundry—7-4-47



మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA 107 B109
పుస్తకం పేరు	[illegible]
తారీఖు	25/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	81
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Ch. Ramya
పేజీలు విడదీసినది	Ch. Ramya
స్కాన్ చేసినది	K.Daveed
పరీక్ష చేసినది	RAMYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	Good